**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 23-05-2025 సంపుటి : 11 | సంచిక : 120 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## దేశవ్యాప్తంగా 103 రైల్వేస్టేషన్లు పున: ప్రారంభం




హైదరబాద్, మే 22,అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక హంగులతో దేశవ్యాప్తంగా తీర్చిదిద్దిన 103 అమృత్ స్టేషన్లను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ 103 రైల్వేస్టేషన్లలో హైదరాబాద్‌లోని బేగంపేట్‌తో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లతో పాటు ఏపీలోని సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ ఉన్నాయి. అమృత్ స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా బేగంపేట స్టేషన్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. అమృత్ భారత్ పథకం కింద రూ 26.55 కోట్ల వ్యయంతో బేగంపేట స్టేషన్‌ను కేంద్రం అభివృద్ధి చేసిందన్నారు. రూ.25.41 కోట్లతో ఓరుగల్లు రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కేంద్రప్రభుత్వం చేపట్టిందని కిషన్ రెడ్డి అన్నారు. అటు రూ. 25.85 కోట్లతో కరీంనగర్ స్టేషన్ అభివృద్ధి చేసింది కేంద్రప్రభుత్వం. ఇక తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌ను రూ. 15 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా తీర్చిదిద్దింది కేంద్రం.అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన బేగంపేట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా మహిళా ఉద్యోగులే నిర్వహించడం గర్వకారణమన్నారు కిషన్ రెడ్డి. భారతదేశ నారీ శక్తికి ఇది నిదర్శనమని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. దేశంలో 1,300 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్లను కేంద్రం ఏకకాలంలో పునరాభివృద్ధి చేస్తోందన్నారు కిషన్ రెడ్డి. తెలంగాణలో కూడా 40 రైల్వే స్టేషన్ల తీర్చిదిద్దుతున్నామన్నారు. 2026 నాటికి, ఈ స్టేషన్లు స్థానిక సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించేలా అభివృద్ధి చేయబడతాయన్నారు. ఈ 40 స్టేషన్లతో పాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ. 720 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు.నాంపల్లి (హైదరాబాద్) రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ. 350 కోట్లు కేటాయించింది. వచ్చే ఏడాది ఈ రెండు స్టేషన్‌లను తిరిగి ప్రారంభించనున్నారు. ఈ సంవత్సరం రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ. 5,337 కోట్లు కేంద్రం కేటాయించింది. అలాగే కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని ప్రధానమంత్రి మంజూరు చేశారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ భూమి పూజ చేశారు. ఈ స్టేషన్‌ను ఈ సంవత్సరం దసరా సందర్భంగా కొమురవెల్లి మల్లన్న భక్తులకు అంకితం చేస్తామన్నారు కిషన్ రెడ్డి.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఓటూ ఫేస్-2 ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అయింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి మద్దతు లేకపోయినా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఓటూ ఫేస్-2 నిర్మాణ పనులు దాదాపు రూ.1,0 00 కోట్ల వ్యయంతో ప్రారంభమ య్యాయి. యాదగిరిగుట్టకు ఓటూ ఆమోదం పొందింది. త్వరలో రూ. 400 కోట్లతో పనులు ప్రారంభమవు తాయ న్నారు కిషన్ రెడ్డి. 121 మానవరహిత లెవల్ క్రాసింగ్‌లను తొలగించాం. 203 కొత్త రోడ్ అండర్ బ్రిడ్జిలు, 43 ఖీః౹లు, 45 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను కేంద్రం నిర్మించింది. అభివృద్ధిని తక్కువ చేసి ట్విట్టర్‌లో విమర్శించే మాజీ మంత్రి వాస్తవాలను అర్థం చేసుకోవాలని హితవు పలికారు కిషన్ రెడ్డి. 174 స్టేషన్లలో హై-స్పీడ్ వై-ఫై సౌకర్యం, 88 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా రూ. 580 కోట్లతో కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో, తెలంగాణలో రైల్వే అభివృద్ధి విప్లవాత్మక రీతిలో జరుగుతుంది.రాష్ట్రంలోని అనేక రైల్వే ప్రాజెక్టులు ప్రస్తుతం భూసేకరణ సమస్యలను ఎదుర్కొంటున్నాయి, ఇది పురోగతిని నెమ్మదిస్తోంది. చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు అప్రోచ్ రోడ్డు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ విస్తరణ కోసం భూసేకరణ పెండింగ్‌లో ఉంది. ఈ అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించాలి. భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడులతో తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తోందని.. దీనికి ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు కిషన్ రెడ్డి.

## ఏ స్కామ్ లేకున్నా, ఏదో స్కామ్ ఉన్నట్టు చూపారు: జగన్



అమరావతి: ఏ స్కామ్ లేకున్నా, ఏదో స్కామ్ ఉన్నట్టు చూపారని ఎపి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజలతో కలిసి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇస్తామని జగన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీలపై నిరసన కార్యక్రమం చేపడతామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ..వచ్చేనెల4న వెన్నుపోటు దినం నిర్వహిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని జగన్ కోరారు. కూటమి ప్రభుత్వం 2015- 19 మధ్య 5 కంపెనీలకు 69 శాతం ఆర్డర్లు ఇచ్చారని చెప్పారు. కొన్ని బ్రాండ్‌లకు మాత్రమే డిమాండ్ సృష్టించారని, లాటరీ పేరుతో రిగ్గింగ్ చేసి మద్యం షాపులు దోచుకున్నారని మండిపడ్డారు. 11 మంది జర్నలిస్టులపై 8 మందిని జైలుకు పంపారని విమర్శించారు. 2,466 మంది వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు పెట్టారని, 766 మంది కార్యకర్తలపై దాడులు జరిగాయని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో 390 మంది హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఢిల్లీలో రెండురోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటన



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. శుక్ర, శనివారాల్లో పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలవనున్నారు. సాయంత్రం ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు బయలుదేరి వెళ్లారు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు రాత్రి 8గంటలకు ఢిల్లీకి చేరుకోనున్నారు. రేపు(మే23) రక్షణ, హోం, ఆర్థిక, జలశక్తి, ఎలక్ట్రానిక్స్ ఐటీ, శాస్త్ర సాంకేతిక, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రులతో సమావేశం కానున్నారు. మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్, నీటి వనరుల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై దృష్టి సారించనున్నారు.నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరుతెన్నులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్వహించే సమీక్షకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. రేపు(శుక్రవారం) ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధన శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం అవుతారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం అందించాలని కోరనున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమవుతారు. ఃఇఒ డిఫెన్స్ కాంప్లెక్స్, ఊంఒ-ంఓఅం కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్‌లో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై చర్చించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అవుతారు.మధ్యాహ్నం 1 గంటకు చంద్రబాబును సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ కలవనున్నారు. సాయంత్రం 3 గంటలకు ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చిస్తారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోం మంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు చంద్రబాబును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కలవనున్నారు. 24వ తేదీన భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం చంద్రబాబు, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.

## కరోనా కేసులు.. అలెర్ట్ చేస్తున్న ప్రభుత్వాలు

విజయవాడ, హైదరాబాద్, మే 22కరోనా మహమ్మారి మళ్లీ కోరలు చాస్తోంది. సింగపూర్, హాంకాంగ్ వంటి దేశాల్లో పెరుగుతున్న కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. మన దేశంలోనూ కేసుల సంఖ్య మళ్ళీ స్వల్పంగా పెరుగుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. మే 12 నుంచి వారం రోజుల్లో 164 కొత్త కేసులు నమోదయ్యాయని చెప్పారు. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న కేసులకు ఏఔ.1 వేరియంట్, దాని సంబంధిత ఉప-రకాలు కారణమని భావిస్తున్నారు. ఇది ఒమిక్రాన్ ః౦.2.86 కుటుంబానికి చెందినదని అంటున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రేవంత్ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గాంధీ ఆస్పత్రిలో 30 పడకలతో కోవిడ్ వార్డ్ వార్డును ఏర్పాటు చేశారు. కోవిడ్ భయంతో అనవసరంగా ఆందోళనకు గురి కావొద్దని గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ వెల్లడించారు. కరోనాను ఎదుర్కొనేందుకు గాంధీ ఆసుపత్రిలో అన్ని ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఓపీ భవనం రెండో అంతస్తులో ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేశామని చెప్పారు.కాగా, ఏఔ.1 వేరియంట్ లక్షణాలు సాధారణంగా తేలికపాటివిగా ఉంటున్నాయి. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, అలసట వంటివి ప్రధాన లక్షణాలు. చాలా కేసుల్లో ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని అదుపులో ఉంచడానికి అప్రమత్తంగా ఉంది. పర్యవేక్షణ, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ , ఎఅఓఖీ ఫ్రేమ్‌ల ద్వారా నిఘా కొనసాగుతోంది. జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం కూడా కేసుల పెరుగుదలకు ఒక కారణం కావచ్చని ఆరోగ్య నిపుణులు భావిస్తున్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి వృద్ధులు, గర్భిణీలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం, తరచుగా చేతులు కడుక్కోవడం మరియు అవసరమైతే కోవిడ్-19 టీకా తీసుకోవడం వంటివి పాటించాలని అంటున్నారు. అయితే, ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భారత ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## మాట మంతి గ్రామీణాభివృద్ధిలో ఒక నూతన యుగం: పవన్ కల్యాణ్



అమరావతి: మాట మంతి, భాగస్వామ్య గ్రామీణాభివృద్ధిలో ఒక నూతన యుగమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన కల్యాణ్ తెలిపారు. సాంకేతికత ప్రపంచాన్ని ఒక ప్రపంచ గ్రామంగా ఏకం చేసిందని, ఇక్కడ క్షణాల్లో మైళ్ల దూరం చేరుకోవచ్చని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో పౌరులను ప్రత్యక్షంగా పాల్గొనేలా చేయడం, వారి సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకునేలా ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాట మంతి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ఓ ట్వీట్ చేశారు.ఈ చొరవలో భాగంగా, ఈరోజు(మే22) తెల్లవారుజామున, శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని రావివలస గ్రామ నివాసితులను టెక్కలిలోని స్థానిక థియేటర్‌కు తీసుకువచ్చారని పవన్ కల్యాణ్ చెప్పారు. తన క్యాంప్ ఆఫీస్ నుంచి ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, వారి ఆందోళనలు, సూచనలు, అభివృద్ధి అవసరాలను వినడానికి వారితో వ్యక్తిగతంగా సంభాషించే అవకాశం తనకు లభించిందని అన్నారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను హాజరైన అధికారులతో సమన్వయంతో పరిష్కరించారని చెప్పుకొచ్చారు. ఎక్కువ సమయం అవసరమయ్యే విషయాల కోసం, సమయపాలనతో సంబంధిత విభాగాలను చేపట్టాలని అభ్యర్థించారు. రావివలస ప్రజలు తమ ఆందోళనలు, ఆశలను వ్యక్తపరచడానికి ముందుకు వచ్చిన ఉత్సాహం తనను చాలా కదిలించిందని పవన్ కల్యాణ్ అన్నారు.వారు కేవలం మాట్లాడలేదు, వారి గ్రామ భవిష్యత్తును తమ చేతుల్లోకి తీసుకున్నారు, ఇది నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ చొరవ కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఊహించిన "గ్రామీణ భారత్ మహోత్సవ్ 2025" దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముందడుగు అని ఉద్ఘాటించారు. మంత్రి అచ్చెన్నాయుడు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు రావివలస గ్రామ ప్రజలకు మద్దతుగా నిలిచారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు

## హీట్‌వేవ్స్‌పై మార్గదర్శకాలు జారీ చేయాలని డిమాండ్..

### కేంద్రానికి 'సుప్రీం' నోటీసులు..!

ఓ కేసు విచారణ సమయంలో సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. హీట్ వేవ్స్ సమయంలో జాతీయ స్థాయిలో మార్గదర్శకాలు జారీ చేయాలని, ఆ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించేలా చూడాలని పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం కేంద్ర హోంమంత్రిత్వశాఖ, పర్యావరణ మంత్రిత్వశాఖ, అటవీ-వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, జాతీయ విపత్తు నియంత్రణ శాఖలకు నోటీసులు జారీ చేస్తూ రెండువారాల్లోగా సమాధానం ఇవ్వాలని కోరింది. పర్యావరణ కార్యకర్త విక్రాంత్ టోంగడ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం విచారించింది. గత సంవత్సరం హీట్‌వేవ్స్, హీట్ స్ట్రెస్ కారణంగా 700 కంటే ఎక్కువ మంది మరణించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. హీట్‌వేవ్స్ అంచనా, హీట్ వార్నింగ్, 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని పిటిషనర్ డిమాండ్ చేశారు.ఈ ఏడాది ఎక్కువ రోజులు హీట్‌వేవ్స్ ఉంటాయని అంచనా వేసినట్లు పిటిషనర్ తరపున న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. గతంలో వడగాలులు వాయువ్య, మధ్య భారతదేశంలో మాత్రమే వీచేవని.. కానీ ఇప్పుడు తూర్పు తీరం, ఈశాన్య ద్వీపకల్పం, దక్షిణ మధ్య ప్రాంతాల్లో భారీగానే ప్రభావం కనిపిస్తుందని పేర్కొన్నారు. జాతీయ మార్గదర్శకాలు-హీట్‌వేవ్స్ నివారణ నిర్వహణ 2019 ఉన్నప్పటికీ, అనేక రాష్ట్రాలు కార్యాచరణ ప్రణాళికను అమలు చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 23-05-2025

## సర్వోన్నత వ్యవస్థల మధ్య ఎందుకీ సంవాదం

మన దేశంలో పరిపాలన రాజ్యాంగం ప్రకారం జరుగుతుంది. ఈ దేశంలో నియంతృత్వానికి చోటు లేదు. ఏకచక్రాధిపత్యానికి అవకాశం లేదు. ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన సాగాలని రాజ్యాంగంలో అనేక నిబంధనలు పొందుపరిచారు. సాధారణంగా రాజ్యాంగం ఇచ్చిన నిర్వచనం ప్రకారం రాష్ట్రపతి అంటే ఈ దేశానికి సర్వస్వం. ఒకరకంగా రాష్ట్రపతిని నిలువెత్తు రాజ్యాంగానికి ప్రతీకగా భావించాల్సి ఉంటుంది. మనదేశంలో వెలువడే ప్రతి ఉత్తర్వు పైన రాష్ట్రపతి సంతకం కచ్చితంగా ఉంటుంది. పరిపాలనలో నేరుగా జోక్యం చేసుకోకపోయినప్పటికీ.. మనదేశంలో సాగుతున్న పరిపాలన మొత్తం రాష్ట్రపతి కనుసన్నల్లోనే నడుస్తూ ఉంటుంది. మన దేశానికి సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అలాగే సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతి తో ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇక మన దేశానికి సంబంధించి ప్రధాన న్యాయమూర్తిని డిసైడ్ చేసే రైట్.. దానికి సంబంధించిన అఫీషియల్ గెజిట్ డిక్లేట్ చేసే రైట్ ఇండియన్ ప్రెసిడెంట్ కు ఉంటుంది. అంతేకాదు ఎంతటి గొప్ప గొప్ప స్థానంలో ఉన్న వ్యక్తులైనైనా సరే.. వారు తప్పులు చేస్తే అభిశంసించి ఆస్థానం నుంచి బయటికి పంపించే అధికారం కూడా మన దేశ పార్లమెంటుకు ఉంటుంది. దానికి ఆమోదముద్ర వేసే హక్కు కూడా రాష్ట్రపతికి ఉంటుంది.. ఇలా చెప్పుకుంటూ పోతే మన రాజ్యాంగంలో ఎన్నో విశేషాలు.. ఎన్నో విశిష్టమైన నిబంధనలు కనిపిస్తూనే ఉంటాయి. మన దేశంలో వ్యవస్థలన్నీ అత్యంత కీలకంగా ఉంటాయి. అలాగని ఒక వ్యవస్థ గొప్పది.. ఇంకో వ్యవస్థ తక్కువని రాజ్యాంగం చెప్పలేదు. ఇక మన దేశానికి సంబంధించి ముఖ్యంగా మూడు కీలక వ్యవస్థలు ఉంటాయి. శాసన, న్యాయ, కార్య నిర్వహణ వ్యవస్థలు కలిసికట్టుగా పనిచేస్తాయి. అయితే రాజ్యాంగం ప్రకారం న్యాయ వ్యవస్థకు ఒక అదనపు అధికారం ఉంటుంది. రాజ్యాంగం ప్రకారం ఏ నిర్ణయమైనా సరే అమలు జరుగుతున్న తీరును పరిశీలించడం.. ఒకవేళ ప్రతికూల పరిస్థితులు ఎదురైతే నేరుగా రంగంలోకి దిగడం.. కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం వంటి హక్కులు సర్వోన్నత న్యాయస్థానానికి ఉంటాయి. దేశం ఏదైనా కష్టకాలంలో ఉన్నప్పుడు కీలక నిర్ణయాలు తీసుకోవాలనుకుంటే రాష్ట్రపతి కార్యాలయం న్యాయవ్యవస్థను సంప్రదిస్తుంది. అవసరమైతే ఏవైనా సలహాలు తీసుకుంటుంది. ఇంతటి దృఢమైన రాజ్యాంగ ఉన్న మనదేశంలో.. నష్టపోగా కొత్త సమస్య ఏర్పడింది. అది కూడా రాజ్యాంగం ఆధారంగానే తలెత్తింది. అదేంటంటే రాష్ట్రపతి గవర్నర్లకు సంబంధించిన నిర్ణయాధికారాల విషయంలో ఒక బార్డర్, టైం పీరియడ్ విధించవచ్చా.. దానిని న్యాయ వ్యవస్థ శాశించగలదా అనేది చర్చకు దారితీస్తోంది. ఇక ఈ విషయం మీద దేశ సర్వోన్నత న్యాయస్థానం మూడు నెలల కాలంలో.. తన వద్దకు వచ్చిన ఒక దస్త్రాన్ని వెంటనే పూర్తిచేసి పంపాలని డెడ్ లైన్ విధించింది. ఒకవేళ అలా చేయని పక్షంలో ఆ బిల్లును ఓకే చేసినట్టుగానే భావించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఎప్పుడైతే ప్రధాన న్యాయస్థానం ఆ మాట చెప్పిందో.. రాష్ట్రపతి రంగంలోకి దిగారు. సుప్రీంకోర్టుకు ఈ విషయంలో ఏకంగా ఒక లెటర్ రాశారు. దీంతో దేశంలో అత్యంత బలవంతమైన రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఇది సంకట పరిస్థితిని తీసుకొచ్చింది.. రాష్ట్ర పరిపాలనలో కీలకమైన గవర్నర్లు పంపించే బిల్లుల విషయంలో.. ఏదైనా ఒక నిర్ణయం తీసుకోవడానికి డెడ్ లైన్ విధిస్తూ సర్వోన్నత నేస్తానం ఇచ్చిన తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. అంతేకాదు సర్వోన్నత న్యాయస్థానానికి ఏకంగా పద్నాలుగు ప్రశ్నలు సంధించారు. అంతేకాదు తన అధికార పరిధిని ప్రశ్నించి.. ఏకంగా కాల పరిమితి విధించే స్థాయి సర్వోన్నత న్యాయస్థానానికి ఉందా అని రాష్ట్రపతి ఒక ధర్మ సందేహాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వం, ఆ రాష్ట్ర గవర్నర్ మధ్య ఏర్పడిన వివాదం సర్వోన్నత న్యాయస్థానం దాకా వెళ్ళింది.. అయితే గవర్నర్లు పంపించే బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాజ్యాంగం లోని 201 అధికరణ ప్రకారం ప్రెసిడెంట్ కు డెడ్ లైన్ విధించింది. అయితే ఈ విషయంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు ఏకంగా ప్రశ్నావళిని సందిస్తూ మే 13న ఒక లెటర్ రాశారు. కాదు అందులో 143 అధికరణ ప్రకారం గవర్నర్లు, రాష్ట్రపతికి డెడ్లైన్ విధించే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా అని ఆమె ప్రశ్నించారు. అధికరణ 201 కింద ఇండియన్ ప్రెసిడెంట్ డిసైడ్ చేసే నాన్ ఆబ్జెక్షన్స్ పై సర్వోన్నత న్యాయస్థానం డిఫరెంట్ వెర్ డిక్ట్స్ ఇచ్చిందని రాష్ట్రపతి గుర్తు చేశారు. దీనిపై లెఫ్ట్ పార్ట్ లతోపాటు, తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా విమర్శలు చేశారు.. సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్రపతి ఎలా వివరణ కోడతారని వారు ప్రశ్నించారు..ఒక రకంగా చూస్తే పార్లమెంట్లో ఎలాంటి చట్టం చేయాలనే విషయంపై ఎవరూ జోక్యం చేసుకోలేరు.

# 25 మెట్రిక్ టన్నుల పండ్లు తిరస్కరణకు రీజనేంటీ

ముంబై, మే 22, (న్యూస్ పల్స్) భారత మామిడిని అగ్రరాజ్యం అమెరికా తిరస్కరించడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా నిర్ణయం వల్ల మన రైతులు భారీగా నష్టపోవాల్సి వచ్చింది. ఏకంగా 15 మామిడి షిప్ మెంట్లను తిరస్కరించడంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అసలు అమెరికా ఇలా ఎందుకు చేసింది? తప్పు ఎవరిది? అనేది హాట్ టాపిక్ గా మారింది. కాగా, అమెరికన్ ఇన్ స్పెక్టర్లు ప్రామాణిక తనిఖీ ప్రోటోకాల్‌ను పాటించడంలో విఫలమయ్యారని భారత్ ఆరోపించింది. ఈ విధానపరమైన లోపం వల్ల ఎగుమతిదారులు మామిడి సరుకును అక్కడే ధ్వంసం చేయాల్సి వచ్చిందని, గణనీయమైన ఆర్థిక నష్టం కలిగిందని వాపోయింది. మామిడి పండ్లు త్వరగా పాడైపోయే స్వభావం, తిరిగి పంపే రవాణ ఖర్చు ఎక్కువగా ఉండటం వల్ల? అమెరికాలో తిరస్కరించబడిన పండ్లను అక్కడే నాశనం చేయాలని ఎగుమతిదారులు నిర్ణయించారు. ఫలితంగా రూ.4 కోట్లు నష్టం వాటిల్లిందని అంచనా. ముంబైలో మామిడి ఎగుమతులకు కీలకమైన ఇర్రేడియేషన్ సౌకర్యాలలో ఒకటైన మహారాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు దీనిపై స్పందించింది. "అమెరికా ఇన్ స్పెక్టర్లు తొందరపడ్డారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత ఏజెన్సీలతో ఈ విషయాన్ని చర్చించలేదు. అమెరికాలోని వారి సీనియర్ కార్యాలయాలకు నేరుగా నివేదించారు. ఫలితంగా 15 షిప్ మెంట్ల మామిడి పండ్లు తిరస్కరించబడ్డాయి" అని తెలిపింది. తిరస్కరించబడిన కన్ సైన్‌మెంట్లలో 10 మంది ఎగుమతిదారుల పంపిన 25 మెట్రిక్ టన్నుల మామిడి పండ్లు ఉన్నాయి. మే 8, 9 తేదీలలో సౌకర్యం వద్ద ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ఓూంఓః ప్రకారం, అమెరికాకి మామిడి ఎగుమతికి అవసరమైన క్లియరెన్స్ డాక్యుమెంట్, ఖఖ203 జారీ చేయడానికి ముందు ఇన్ స్పెక్టర్లు తమను సంప్రదించి ఉంటే ఈ సమస్య పరిష్కారం అయ్యేదని అభిప్రాయపడింది. లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా అమెరికాలోని ప్రధాన ఎంట్రీ పాయింట్ల వద్ద ఎగుమతులు నిలిచిపోయాయి. ఆ పండ్లు ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ఇర్రేడియషన్ అంటే.. తెగులు నిర్మూలన ప్రక్రియ. ముంబైలోని జూఅం నియమించిన ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగిందని వివరించారు. ఇర్రేడియేషన్ ఎక్స్‌పోజర్ స్థాయిలను ట్రాక్ చేయడానికి ఉపయోగించే డోసిమీటర్ రీడింగ్‌లను తనిఖీ ప్రక్రియలో ఫెసిలిటీ సిబ్బంది సరిగ్గా నమోదు చేయలేదని తెలుస్తోంది. తాత్కాలికంగా ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, ముంబై ఇర్రేడియేషన్ ఫెసిలిటీలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. మే 11 నుంచి 18 మధ్య, ముంబై ఫెసిలిటీ నుండి మామిడి ఎగుమతులు తిరిగి పుంజుకున్నాయి. 53,072 బాక్స్‌లు ? 185.75 మెట్రిక్ టన్నులకు సమానం. 39 కన్ సైన్‌మెంట్‌లలో అమెరికాకు రవాణ చేయబడ్డాయని ఓూంఓః నివేదించింది. భారత్ ప్రస్తుతం అమెరికాకు మామిడి పండ్లను ఎగుమతి చేయడానికి 3 యుఎస్‌డిఎ-ఆమోదించిన ఇర్రేడియేషన్ ఫెసిలిటీలను ఉపయోగిస్తోంది. అవి ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్‌లో ఉన్నాయి. ఇటీవలి ఎదురుదెబ్బ తగిలినా.. అమెరికాకు భారత మామిడి ఎగుమతులు వేగంగా జరుగుతున్నాయి. ఈజ24లో ఎగుమతి విలువ 130 శాతం పెరిగి 10 మిలియన్ డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం ఇది 4.36 మిలియన్ డాలర్లు. అల్ఫోన్సో, కేసర్, బంగనపల్లి, హిమాయత్ వంటి మామిడి రకాలు ఇప్పటికే అమెరికాలో మార్కెట్ యాక్సెస్‌ను పొందాయి. ఉత్తర భారత రకాలైన రాస్పురి, లాంగ్రా, చౌసా, దశేరి ఇర్రేడియేషన్ చికిత్స కోసం కూడా అనుమతి పొందాయి.

# దౌత్య యుద్ధం మొదలైంది




న్యూఢిల్లీ, మే 22, (న్యూస్ పల్స్)పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికలపై బహిర్గతం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్ ఔట్‌రీచ్' పేరుతో దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ దౌత్యవేత్తలతో కూడిన అఖిలపక్ష బృందాలు మే 21న 33 దేశాలకు పర్యటనలు చేపట్టాయి. ఈ బృందాలు ఐక్యరాష్ట్ర సమితి (ఐరాస) భద్రతా మండలి సభ్య దేశాలతోపాటు భవిష్యత్తులో ఈ మండలిలో చేరే అవకాశం ఉన్న దేశాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ పర్యటనల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని బహిర్గతం చేయడంతో పాటు, భారత్ దృఢమైన వైఖరిని అంతర్జాతీయ సమాజానికి వివరించడం లక్ష్యంగా ఉంది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ, పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలు ఉన్నాయని భారత్ ఆరోపించింది. దీనికి ప్రతీకారంగా, భారత సైన్యం మే 7 నుంచి?10 వరకు 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టి, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని 9 ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, వందలాది డ్రోన్లు, 70 మందికి పైగా పాక్ సైనిక సిబ్బంది హతమయ్యారు. పాకిస్థాన్ ఎదురుదాడి ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది, పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని అంతర్జాతీయంగా బహిర్గతం చేసేందుకు భారత్ ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు 33 దేశాల్లో పర్యటించి, ఆయా దేశాల ప్రభుత్వాధినేతలు, పార్లమెంటేరియన్లు, మేధావులు, మరియు మీడియా ప్రతినిధులతో సమావేశమై భారత్ దృక్పథాన్ని వివరిస్తాయి. మే 21, 2025న ఈ పర్యటనలు ప్రారంభమయ్యాయి, ఇందులో రెండు బృందాలు జపాన్, యూఏఈకి బయల్దేరాయి.

సంజయ్ ఝా బృందం: జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని ఈ బృందం జపాన్, ఇండోనేసియా, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో పర్యటిస్తుంది. ఈ బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజితా సారంగి, బ్రిజ్లాల్, హేమాంగ్ జోషి, ప్రధాన్ బారువా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, మరియు మాజీ దౌత్యవేత్త మోహన్ కుమార్ ఉన్నారు.

శ్రీకాంత్ శిందే బృందం: శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని ఈ బృందం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్, లెబీరియాలో పర్యటిస్తుంది. ఈ బృందం మే 21 రాత్రి 9 గంటలకు యూఏఈకి బయల్దేరనుంది.

33 దేశాల ఎంపిక..

ఈ 33 దేశాల ఎంపిక వెనుక ఒక వ్యూహాత్మక ఉద్దేశం ఉంది. బీజేపీ ఎంపీ అపరాజితా సారంగి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దేశాలలో 15 ఐరాస భద్రతా మండలి సభ్య దేశాలు (5 శాశ్వత సభ్య దేశాలు: అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, 10 తాత్కాలిక సభ్య దేశాలు) ఉన్నాయి. మిగిలిన దేశాలు భవిష్యత్తులో భద్రతా మండలిలో చేరే అవకాశం ఉన్నవి లేదా అంతర్జాతీయ వేదికలపై భారత్ దృక్పథాన్ని సమర్థించే దేశాలు. విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం (మే 20, 2025) ఈ బృందాలతో సమావేశమై, ఈ దేశాల ఎంపిక వెనుక ఉన్న వ్యూహాత్మక కారణాలను వివరించారు. ఈ దేశాలు ఐరాసలో భారత్ దౌత్య ప్రభావాన్ని పెంచడంలో, పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

దౌత్య యుద్ధం లక్ష్యాలు

ఈ అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలలో నిర్వహించే చర్చల ద్వారా కింది లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తాయి..

పాకిస్థాన్ ఉగ్రవాద సహకారం బహిర్గతం: పహల్గాం దాడి వంటి ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ అందిస్తున్న మద్దతును ఆధారాలతో సహా వివరించడం.

ఆపరేషన్ సిందూర్ యొక్క న్యాయబద్ధత: భారత్ యొక్క దాడులు దేశ రక్షణ మరియు ఉగ్రవాద నిర్మూలన కోసం చేపట్టిన చట్టబద్ధమైన చర్యలని స్పష్టం చేయడం.

అంతర్జాతీయ మద్దతు సమీకరణ: ఐరాస భద్రతా మండలి, ఇతర అంతర్జాతీయ సంస్థలలో పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడానికి మద్దతు కూడగట్టడం.

భారత్ యొక్క శాంతి సందేశం: సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో భారత్ యొక్క నిబద్ధతను, శాంతి స్థాపనకు దాని సహకారాన్ని హైలైట్ చేయడం.

ఈ దౌత్య యుద్ధం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. పాకిస్థాన్, చైనా వంటి దేశాల మద్దతుతో ఐరాసలో తమ దృక్పథాన్ని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అదనంగా, కొన్ని దేశాలు భారత్, పాకిస్థాన్ మధ్య తటస్థ వైఖరిని అవలంబించవచ్చు. ఇది భారత బృందాలకు అడ్డంకిగా మారవచ్చు. అయినప్పటికీ, వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులను ఈ బృందాలలో చేర్చడం ద్వారా, భారత్ ఈ కార్యక్రమానికి జాతీయ ఐక్యత యొక్క సందేశాన్ని జోడించింది, ఇది అంతర్జాతీయ సమాజంలో దాని వాదనలకు బలాన్ని చేకూర్చవచ్చు.

## 120 నుంచి 500 మిలియన్ డాలర్లకు పెరిగిన ఎగుమతులు

ముంబై, మే 22, (న్యూస్ పల్స్)టీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్-ఇన్- ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

### కోడ్ భాషలో చాటింగ్, ఖీూ నేతలే టార్గెట్

ముంబై, మే 22, (న్యూస్ పల్స్)దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్ర కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అహం పేరుతో 12 మందితో సిరిజ్ ఓ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, వరంగల్, విజయనగరం యువకులతో గ్రూప్ క్రియేట్ చేశాడు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ ఆదేశాలతో అహం సంస్థను ఏర్పాటు చేశాడు సిరాజ్. అహం సంస్థ కోసం 40 లక్షల నగదును సిరాజ్‌కు పంపాడు ఇమ్రాన్. పేలుళ్లకు కేసులో సిరాజ్, సమీర్‌ను 5 రోజుల కస్టడీకి అనుమతించింది కోర్టు. సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించారు. సిరాజ్, సమీర్ ఫోన్ చాటింగ్స్ రిట్రీవ్ చేశారు పోలీసులు. ఇన్‌స్టాలో కోడ్ భాషలో సిరాజ్, సమీర్ మాట్లాడుకున్నారు. అమెజాన్ నుంచి పేలుడు పదార్థాలు కొనుగోలు చేయాలని చాటింగ్ చేశారు. విజయనగరంలో కెమికల్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని సిరాజ్ నిర్ణయించాడు. కెమికల్ ల్యాబ్‌కు అందరినీ తీసుకొచ్చి ప్రయోగాలు చేసేలా సిరాజ్ ప్లాన్ చేశాడు. ఆర్ఎస్ఎస్ నేతలను టార్గెట్ చేద్దామని యువకులకు తెలిపాడు సిరాజ్. అది సక్సెస్ అయిన తర్వాత మరిన్ని పనులు చేద్దామని సిరాజ్ ప్లాన్ చేశాడు. ప్లాన్ రెడీ అయ్యింది, అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం అంటూ చాటింగ్ చేశాడు. ఆర్డర్ చేసిన పేలుడు పదార్థాలను వీడియో చాటింగ్‌లో చూపెట్టుకున్నాడు సిరాజ్. 12 మంది కలిసి గ్రూప్ కాల్‌లో మాట్లాడుకుందామని తెలిపాడు సిరాజ్.

## పర్వతాపూర్ లో హైడ్రా కూల్చివేతలు

మేడ్చల్ మే 22, (న్యూస్ పల్స్)మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్ లోని కబ్జాకు గురైన ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలలోని అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. గురువారం ఉదయం నుండి కూల్చివేతలు కొనసాగాయి. సర్వే నంబర్ లు 1, 12 లోని స్మశాన వాటికలను కబ్జా చేసి కబ్జాదారులు అమ్మేసారు. బుధవారం ఉదయం మేడిపల్లి లోని సేజ్ స్కూల్లోని అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. నిన్న మధ్యాహ్నం బోడుప్పల్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను పరిశీలించిన రంగనాథ్, కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చిన ఉదయం నుండే హైడ్రా బృందాలు దిగి కూల్చివేతలు చేపట్టారు..గత రెండు ఏళ్లుగా స్మశాన వాటికలు కబ్జాకు గరైయాయి. హైడ్రా సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించడంతో ముస్లిం, క్రిస్టియన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెరగనున్న భూముల ధరలు

హైదరాబాద్, మే 21, (న్యూస్ పల్స్)తెలంగాణలో రియల్ ఎస్టేట్ వృద్ధితో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. అయితే ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం తక్కువ విలువలు ఉండటంతో సర్కార్ ఆదాయానికి గండి పడుతోంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించి, ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ దీనిపై చర్చించింది. ప్రైవేట్ ఏజెన్సీ నివేదిక ఆధారంగా, పెంపు శాస్త్రీయంగా ఉండాలని సూచించారు. త్వరలోనే పెంపుపై తుది నిర్ణయం వెలువడనుంది. తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అయితే మారు మూల పల్లెల్లోనూ ఎకరం లక్షల్లో పలుకుతుండగా.. ప్రభుత్వ రికార్డుల్లోని వాటి విలువలు తక్కువగా ఉంటుంది. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ వాల్యూ మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన వనరుల సమీకరణ సమావేశంలో భూముల విలువ పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. దీనితో రాష్ట్ర స్థాయిలో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ సమావేశమై ఈ అంశంపై చర్చించింది. గతంలోనే ఒక ప్రైవేట్ ఏజెన్సీతో భూముల విలువ పెంపుపై అధ్యయనం చేయించిన ప్రభుత్వం, ఆ నివేదిక ఆధారంగా ఆదాయాన్ని పెంచే మార్గాలను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ శాఖకు సూచించింది. పలు దఫాలు సమావేశమైన అధికారులు తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించారు. రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వస్తున్న ఈ విలువ పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. తాజాగా నివేదిక ఇవ్వాలని కోరడంతో పెంపు ఖాయమనే చర్చ జరుగుతోంది. రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ చైర్మన్‌గా, జాయింట్ ఐజీ కన్వీనర్‌గా వ్యవహరించే లో సీసీఎల్ఏ కార్యదర్శి, ఇతర శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారు.

# మాస్టర్ మైండ్ ను ఎలా పట్టుకున్నారంటే

శ్రీకాకుళం, మే 22, మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు చత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్ ఖాతాలో ధృవీకరించారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బ తగిలిన్లయింది. గత కొన్ని నెలలుగా మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భద్రతాదళాలతో పాటు స్థానిక పోలీసులు సంయుక్తంగా కలిసి నిర్వహించిన అనేక ఎన్ కౌంటర్లలో గత మూడు నెలల్లోనే మూడు వందల మంది వరకూ మావోయిస్టులు హతమయ్యారు. అగ్రనేతలు అందరూ వరసగా మృతి చెందడంతో మావోయిస్టులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. 2026 నాటికి మావోయిస్టులను సమూలంగా ఏరివేస్తామన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. అందులో భాగంగానే ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో మకాం వేసిన మావోయిస్టులపై గత కొన్ని నెలలుగా భద్రతాదళాలు విరుచుకుపడుతున్నాయి. మావోయిస్టులకు అన్ని రకాలుగా సాయం చేస్తున్న గిరిజనులను మచ్చిక చేసుకుని వారి ఆనుపానులను పసిగట్టి ఆ ప్రాంతంలోకి వెళ్లి మరీ ఎన్ కౌంటర్ చేసేస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా కూడా మావోయిస్టులను ఏరివేస్తున్నారు. గత మూడు నెలల్లో మావోయిస్టులు ఇంత పెద్ద సంఖ్యలో చనిపోవడం అంటే పక్కా ప్లాన్ తో ప్రభుత్వం ముందుగానే సమాచారం అందుకుని అదను చూసి మాటు వేసి వారిపై దాడులకు దిగడంతో మావోయిస్టుల ఎటూ తప్పించుకోలేకపోతున్నారు. వేసవి కాలం కావడంతో నీటి సమస్య, వ్యాధుల సమస్యతో పట్టణ ప్రాంతాలకు, సమీపంలోని గిరిజన ప్రాంతాలకు వచ్చే అవకాశముందని భావించిన భద్రతాదళాలు సమస్త సమాచారాన్ని సేకరించి వారిని అంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో భద్రతాదళాలు ఈ ఆపరేషన్ కొనసాగిస్తూ మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు. మావోయిస్టుల్లో మాస్టర్ మైండ్ గా పేరున్న నంబాల కేశవరావు కూడా ఈ ఎన్ కౌంటర్ లో మరణించడంతో మావోయిస్టులు


### సిక్కోలు నుంచి జాతీయ స్థాయి వరకు

దాదాపు అంతమయిందన్న అభిప్రాయంలో ప్రభుత్వం ఉంది. నంబాల శంకరరావు స్కెచ్ వేస్తే ఇక తిరుగుండదు. అనేక కేసుల్లో ఆయన సూత్రధారి. పాత్రధారి. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు కూడా ఉందంటే ఏ స్థాయి నేత అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2010 సంవత్సరంలో బస్తర్ లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిలోనూ నంబాల కేశవరావుదే కీలకపాత్ర. మావోయిస్టు అగ్రనేత గణపతి రాజీనామాతో 2018 పార్టీకి సుప్రీం కమాండర్ గా బాధ్యతలు చేపట్టిన నంబాల కేశవరావు పార్టీలో అంచెలంచెలంచెలుగా ఎదిగారు. గెరిల్లా వ్యూహాలు రచించడం, ఐఈడీలు పేల్చడంలో నంబాల కేశవరావు దిట్ట. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చేసిన నంబాల కేశవరావు ఎంటెక్ చేస్తున్న సమయంలో నక్సలిజానికి ఆకర్షితుయ్యాడు. 1983 నుంచి ఆయన అదృశ్య జీవితం గడుపుతున్నాడు. ఇరవై మంది మావోల మృతి అనేక కేసుల్లో... 1955లో శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేటలో కేశవరావు జన్మించారు. 1970ల నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుగ్గా ఉన్న కేశవరావు 1980లో ఒకసారి అరెస్ట్ అయిన నంబాల కేశవరావు 1987లో బస్తర్ అడవుల్లో కేశవరావు ఎల్టీటీఈ నుంచి శిక్షణ పొందారు. అంబుష్ టాక్టిక్స్, జిలెటిన్ హ్యాండ్లింగ్‌లో కేశవరావుకు శిక్షణ ఇచ్చారు. 1992లో పీపుల్స్ వార్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన కేశవరావు 2018లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ కావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమును హతమార్చిన కేసులో కూడా నంబాల కేశవరావు స్కెచ్ వేశాడంటారు. చంద్రబాబు పై అలిపిరి లో దాడి కేసులోనూ ఆయన హస్తం ఉంది. నంబాల కేశవరావు మృతితో మావోయిస్టు ఉద్యమానికి భారీగా ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మావోయిస్టులపై అతిపెద్ద విజయంగా ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఆపరేషన్ మావోయిస్టు కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామన్నప్రధాని మోదీ శాంతి భద్రతల కోసం మావోయిస్టులను అంతంచేస్తామని చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో... కాగా ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో ఈరోజు ఇరవై ఏడు మంది మావోయిస్టులు మరణించడంపై ఆయన స్పందించారు. భద్రతాదళాల విజయం చూసి గర్వంగా ఉందన్న మోదీ, మావోయిజాన్ని తుదముట్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అడవుల్లో ఉంటూ అభివృద్ధికి అడ్డంపడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మోదీ అన్నారు. మావోయిస్టుల అగ్రనేతలు కూడా మరణించడంతో మావోలకు ఇది ఎదురు దెబ్బగా మోదీ అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఎక్స్ లో మోదీ పోస్టు చేశారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం టీచర్ పోస్టులు

విజయవాడ, మే 22,పాఠశాల విద్యా శాఖకు సంబంధించి 2,260 టీచర్ పోస్టుల కల్పనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. చి.ఖ.(అ) నెం. 132/ 2016 లో భారత సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు జారీచేసిన ఉత్తర్వులకు అనుగుణంగా 1136 ాఉబ, 1124 పాఠశాల సహాయకుల పోస్టులు మొత్తం 2,260 ఖాళీగా ఉన్న అదనపు పోస్టులుగా మార్చుతూ ఏప్రిల్ 15న పాఠశాల విద్యా శాఖ జారీ చేసిన ఉ.ా.ఓబ. నెం. 13 ను ధృవీకరించేందుకు చేసిన ప్రతిపాదనకు ఏపీ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యావకాశాలను పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల కోసం 2,260 కొత్త పోస్టుల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మేధోపరమైన వైకల్యాలు, ప్రత్యేక అభ్యాస వైకల్యాలు వంటి పరిస్థితులు ఉన్న వ్యక్తులకు తగిన విద్యాపరమైన మద్దతును అందించడమే దీని లక్ష్యమని మంత్రి మండలి భావించింది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడంలో, విద్యా వ్యవస్థలో సమానత్వాన్ని ప్రోత్సహించడంలో ఇది కీలకమైన దశ. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో 245 పోస్టుల కల్పనకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జిల్లా జడ్జి కేడర్లో రిజిస్ట్రార్ (జ్యుడీషియల్. ఎఎ), రిజిస్ట్రార్ (న్ఫ్రాస్ట్రక్చర్), ఎడిటర్, జాయింట్ రిజిస్ట్రార్లు, డిప్యూటీ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సెక్షన్ ఆఫీసర్లు, కోర్ట్ ఆఫీసర్లు, స్క్రూటినీ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయనున్నారువాటితో పాటు అకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్/ ట్రాన్స్‌లేటర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్, అప్పల్ డివిజన్ స్టెనో, అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, టైపిస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కాపియర్ మెషిన్ ఆపరేటర్లు, సీనియర్ సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్లు, ప్రాజెక్ట్ లీడర్/ ప్రాజెక్ట్ హెడ్, మాడ్యూల్ లీడర్లు/ యూజర్ ఇంటర్ఫేస్(ఙఎ) వెబ్ డిజైనర్ల అదనపు పోస్టులకు అనుమతిని మంజూరు చేయాలని ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో రెండు నలభై ఐదు (245) పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# పసుపు దండు ప్రక్షాళన...



కడప, మే 22,తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన మొదల కానుంది. మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు. గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలి నుంచి పార్టీలో ఉన్నవారితో పాటుగా సీనియర్ నేతలను కూడా పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాత్రమే పరిమితం చేయనున్నారని తెలిసింది. పాదయాత్ర సందర్భంగా ... నారా లోకేశ్ 2024 కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సక్సెస్ కావడానికి యువనేతలే కీలకంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జనసమీకరణ దగ్గర నుంచి పాదయాత్ర తమ నియోజకవర్గంలోకి వచ్చినప్పుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా కొందరు యువనేతలు మాత్రమే పర్యవేక్షించారు. లోకేశ్ టీంతో టచ్ లో ఉండి తమ నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు సభలు, సమావేశాలు, వివిధ వర్గాలతో చర్చలు వంటివి సక్సెస్ చేయడంలో యువ నేతలే కీలక భూమిక పోషించారు. లోకేశ్ తన పాదయాత్ర డెయిరీలో వారి పేర్లను కూడా నియోజకవర్గాల వారీగా నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే అందులో కొందరికి నామినేటెడ్ పోస్టులు దక్కగా, మరికొందరికి పార్టీలో కీలక పదవులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యువతతో పాటు సామాజికవర్గాలు, ప్రాంతాల వారీగా కూడా ఎంపిక చేసిన నేతలకు పదవులు ఇచ్చి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఉన్న వారికి సయితం ఈ సారి పార్టీలో కీలక పదవులు వరించనున్నాయని చెబుతున్నారు. లోకేశ్ టీం వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఈ కూర్పును చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీకి చెందిన అన్ని విభాగాలను కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. పార్టీ అనుబంధ విభాగాలైన విద్యార్థి, యువజన, మహిళ వంటి వాటికి కూడా కొత్త వారిని నియమించే అవకాశాలున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నియమించే కార్యవర్గం ఎన్నికల వరకూ కొనసాగుతుందని, వారి నుంచి ఫీల్డ్ లెవెల్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం తో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలను నారా లోకేశ్ చేపట్టనున్నారని అంటున్నారు. పార్టీ మొత్తాన్ని లోకేశ్ చేతుల్లో ఉంచి తాను పాలనపరమైన విషయాలను చూసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా కసరత్తులు చేస్తున్నారని తెలిసింది. సీనియర్లను తొలగించడంతో పాటు కొత్తముఖాలకు చోటు కల్పించి పార్టీ పటిష్టతకు బాటలు వేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచనగా ఉంది.

## అనకాపల్లిలో టీడీపీ మినీ మహానాడు

అనకాపల్లి,పాయకరావుపేట నియోజకవర్గం,యస్ రాయవరం మండలం అడ్డురోడ్డులో అనకాపల్లి జిల్లా మినీ మహానాడు జరిగింది. హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో మినీ మహానాడు నిర్వహించారు. మినీ మహానాడులో అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లురవీంద్ర,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. మంత్రులు వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర,టిడిపి నాయకులు.జ్యోతి ప్రజ్వలన చేసి,తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. మినీ మహానాడులో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా అమోదించారు.

# కొణతాల, మండలి మౌనమేలా...

విజయవాడ, మే 22, జనసేన పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. కానీ ఇందులో నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మినహాయించివెవరూ పెద్దగా యాక్టివ్ గా లేరు. కూటమి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలకు గాని, విపక్షాలు చేస్తున్న ప్రచారంపై కానీ వీరు ఎవరూ స్పందించడం లేదు. మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు వచ్చినప్పటికీ పవన్ కల్యాణ్ తో సమావేశమై వెళ్లిపోతున్నారు. అంతే తప్ప తమ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి పనుల గురించి కూడా వారు వివరించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఏదైనా ఉంటే నాదెండ్లమనోహర్, కందుల దుర్గేశ్ మాత్రమే రెస్పాండ్ అవుతున్నారు.. ఎన్నికల ముందే తెలుస్తుందా? సీనియర్ నేతగా... పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా లేనట్లే కనిపిస్తున్నారు. జనసేనకు చెందిన ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలల్లో సీనియర్ నేతలు కూడా ఉన్నారు. మండలి బుద్ధప్రసాద్ అందులో ఒకరు. 2024 ఎన్నికలకు ముందు చివరి క్షణంలో పార్టీలో చేరి జనసేన టిక్కెట్ ను మండలి బుద్ధప్రసాద్ తెచ్చుకోగలిగారు. అవనిగడ్డ జనసేనలో కొంత అప్పట్లో వ్యతిరేకత వ్యక్తమయినా పెద్దమనిషి కావడం, వివాదాలకు దూరంగా ఉండే మండలి బుద్ధ ప్రసాద్ ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేయడమే కాకుండా రాజకీయంగా అనుభవమున్న నేతగా ఆయన గుర్తింపు పొందారు. మిగిలిన వారు కొత్తగా ఎంపికయినా మండలి బుద్ధ ప్రసాద్ లాంటి వాళ్లు మౌనంగా ఎందుకుంటున్నారన్నది జనసైనికులను వేధిస్తున్న ప్రశ్న. ఇక మరో సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. ఈయన కూడా సీనియర్ నేత. మాజీ మంత్రిగా కాంగ్రెస్ లో పనిచేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న కొణతాల రామకృష్ణ తర్వాత వైసీపీలో చేరడం తర్వాత జగన్ తో విభేదాలు తలెత్తి బయటకు రావడం జరిగింది. దాదాపు కొన్నేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న కొణతాల రామకృష్ణకు అన్ని సబ్జెక్టులపై అవగాహన ఉంది. 2024 ఎన్నికలకు ముందు ఆయన జనసేనలో చేరారు. ఆ టిక్కెట్ ను నాగబాబుకు అనుకున్నా చివరి నిమిషంలో పవన్ కల్యాణ్ కొణతాలకు కేటాయించారు. గెలిచినా కొణతాలకు సీనియర్ కోటాలో మాత్రం మంత్రి పదవి దక్కలేదు. అయితే ఇప్పుడు మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ ఇద్దరూ మౌనంగా ఉండటమే పార్టీలో చర్చనీయాంశమైంది. అసలు వీళ్లిద్దరికీ ఏమైందన్న అభిప్రాయం జనసైనికుల్లో కలుగుతుంది. సీనియర్ నేతలు, అనుభవమున్న లీడర్లు అయినా పవన్ కల్యాణ్ కు అన్ని విషయాల్లో చేదోడు, వాదోడుగా ఉండాల్సిన సమయంలో ఎందుకు దూరం పాటిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. రాష్ట్ర స్థాయి నేతలు వారి నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. వారంతట వారే దూరమయ్యారా? లేక పవన్ కల్యాణ్ దూరం పెట్టారా? అన్న చర్చ కూడా పార్టీలో జరుగుతుంది. సబ్జెక్ట్ లపై కమాండ్ ఉన్న ఇద్దరు నేతలు కామ్ గా ఉండటం పార్టీకి మంచిది కాదని పలువురు జనసేన నాయకులే సూచిస్తున్నారు. మరి ఇందులో నిజానిజాలు ఏంటన్నది వారే చెప్పాల్సి ఉంది.

# వైసీపీ నుంచి మరో ఎంపీ జంప్

విజయవాడ, మే 22వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామని వైసీపీ అధినాయకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ళ పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారు ఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు. మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాధరెడ్డి, ఆళ్ళ అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వనీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు. అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన వేడ రఘునాధరెడ్డి. 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట. సో ఈ ఇద్దరి విషయంలోనే రాజకీయంగా అంతా చర్చిస్తున్నారు. గొల్ల బాబూరావు పేరు ఆ మధ్య వినిపించినా తనకు రాజకీయ జన్మ ఇచ్చిన వైఎస్సార్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పారు. మేడా మల్లికార్జున రెడ్డి కూడా గతంలోనే పార్టీని వీడను అని గట్టిగా చెప్పారు కానీ ఇది రాజకీయం కాబట్టి ఏమైనా జరగవచ్చు. అయితే వైసీపీ నుంచి బయటకు వస్తే తాము రాజీనామా చేసిన ఎంపీ సీటు తిరిగి తమకే ఇవ్వాలని ఒక కండిషన్ మీద మాత్రమే ఎవరు పదవి వదులుకున్నా చెబుతున్నారు అని అంటున్నారు. అంటే తాము పార్టీ మారుతాము కానీ ఎంపీ సీటు మళ్ళీ మాకే ఇవ్వాలని వారు కోరుతున్నారు. మరి ఆ షరతుని అటు టీడీపీ కానీ బీజేపీ కానీ అంగీకరిస్తే ఆయా పార్టీల తరఫున వీరు తిరిగి రాజ్యసభకు వెళ్ళే చాన్స్ ఉంది అంటున్నారు ఇప్పటికి అయితే టీడీపీ అధినాయకత్వం నుంచి ఒక హామీ తీసుకునే సదరు ఎంపీ వైసీపీని వీడడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. సో మహానాడులో వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చేలా రాజ్యసభ ఎంపీ ఒకరు సైకిలెక్కుతారని దీనిని సంబంధించిన లాంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని అంటున్నారు. సో ఎవరా ఎంపీ ఏమా కథ అంటే మహనాడు వరకూ ఆగాల్సిందే అంటున్నారు.

# విశాఖలో వైసీపీ రిపేర్...

విశాఖపట్టణం, మే 22, ఉత్తరాంధ్ర అంతటా ప్రభంజనం వీచినా, వైసీపీ విజయం కోసం పరితపిస్తున్న ఆ ప్రాంతం మరేదో కాదు..స్టీల్ సిటీ విశాఖనే. 2019 ఎన్నికల్లో రాష్ట్ర మంతటా ప్రభంజనం సృష్టించినా విశాఖ సిటీలో మాత్రం వైసీపీ అంతగా ప్రభావం చూపలేకపోయింది. విశాఖ నాలుగు దిక్కులూ సైకిల్ పార్టీకే జై కొట్టాయి. విశాఖ అర్బన్ లో వైసీపీ అంతగా ప్రభావం చూపించలేకపోయింది. 2021లో జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో కూడా వైసీపీ బొటా బొటీ మెజారిటీనే సాధించింది. 30కి పైగా కార్పొరేషన్ వార్డులను టీడీపీ గెలుచుకుంది. ఇక మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైసీపీ పూర్తిగా తుడుచుకుపెట్టుకుపోగా..టీడీపీ రాష్ట్రస్థాయిలో 90శాతం మెజార్టీలను సాధించి రికార్డు సృష్టించింది. విశాఖను రాజధాని చేస్తామని ఎన్నికల బరిలోకి దిగినా సరే జనం మాత్రం కూటమివైపే మొగ్గుచూపారు. ఇక్కడ విజయం కోసం వైసీపీ ఎన్ని ప్రయోగాలు చేసినా సరే అందని పార్టీకి అందని ద్రాక్ష మాదిరే అవుతోందే తప్ప సక్సెస్ కాలేకపోతోంది. విశాఖలో వైసీపీని గాడిలో పెట్టేందుకు పార్టీ అధిష్టానం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ గా తొలుత విజయసాయి రెడ్డిని?ఆ తర్వాత వైవీ సుబ్బారెడ్డికి బాధ్యతలు అప్పగించినా సేమ్ సీన్ రిపీట్ అయింది. దీంతో ఇప్పుడు లేటెస్ట్ గా రీజనల్ కో ఆర్డినేటర్ గా కాకినాడ జిల్లాకు చెందిన కురసాల కన్నబాబుకు బాధ్యతలు అప్పగించారు. ఉత్తరాంధ్రాతో పాటు విశాఖలో ఓసీ కాపులు ఎక్కువగా ఉన్నారన్న కారణంతో సామాజిక కోణంలో ఆయన నియామకం జరిగిందన్న చర్చ నడుస్తోంది. అయితే కురసాలకు తోడుగా బీసీ నేత ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ పొలిటీషియన్ కదిరి బాబూరావుని కూడా విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం పరిశీలకులుగా ఇటీవలే వైసీపీ అధిష్టానం నియమించింది. ఇలా పార్టీ కో ఆర్డినేటర్ లు, పరిశీలకులు, ఇన్ చార్జిలు సంగతి పక్కన పెడితే విశాఖ వైసీపీలో నాయకులకు కొదలేలేదు. అయితే వీరి మధ్య కో ఆర్డినేషన్ అంతగా లేదన్నట్లుగా జిల్లా రాజకీయాల్లో వార్తలు విన్పిస్తున్నాయి. విశాఖలో పార్టీని పటిష్టం చేయాల్సిన బాధ్యత కాకినాడకు చెందిన కురసాల కన్నబాబు ప్రకాశం జిల్లాకు చెందిన బాబూరావు వీరిద్దరిపై ఉంది. వీరిద్దరూ తొలుత జిల్లాలో ఉన్న సీనియర్లు, జూనియర్లే కాకుండా స్థానిక నాయకులు, స్థానికేతర నాయకులు ఇలా అందరినీ కలుపుకుని పోవాల్సిన అవసరం ఉందన్న వాదన విన్పిస్తోంది. సామాజికవర్గాలవారీగా ఈక్వేషన్లను సరిచూసుకుంటూ ముందుకు సాగాలి. వీటిన్నింటి కంటే ముందుగా పార్టీ క్యాడర్ లో ఉన్న నిస్తేజాన్ని పోగొట్టి వారిలో ఉత్సాహాన్ని నింపేలా కార్యక్రమాలు చేపట్టాల్సిందేనని కొందరు కుండబద్దలు కొడుతున్నారు. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖలో వైసీపీని బలోపేతం చేయకపోతే మరోసారి సేమ్ సీన్ రిపీట్ అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఇందుకు అనేక రిపేర్లు చేయాల్సి ఉందంటున్నారు. మరి ఆ రిపేర్లకు పార్లమెంట్ పరిశీలకులుగా వచ్చిన బాబూరావు హ్యాండ్ ఎంతవరకూ కలసి వస్తుందో..ఆయన లక్కీ హ్యాండ్ అవుతారా లేదా అన్నది తొందర్లో చూడాల్సి ఉందని పార్టీలో చర్చ నడుస్తోంది.

# బియ్యం డోర్ డెలివరీ ఆపి లిక్కర్ డోర్ డెలివరీ చేస్తున్నారు

### లిక్కర్ కేసుపై స్పందించిన వైఎస్ జగన్

తాడేపల్లి,లిక్కర్ అమ్మకాలు పెరిగితే లంచాలు ఇస్తారు. మా హయాంలో లిక్కర్ అమ్మకాలు తగ్గాయని మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం అయన మీడియాతో మాట్లాడారు. మద్యం తయారీ సంస్థలు నష్టపోయాయి. నష్టపోయినప్పుడు మద్యం సంస్థలు లంచాలు ఎందుకిస్తాయి. మద్యం విక్రయాలు ప్రైవేటుకి ఇస్తే లంచాలు ఇస్తారు. మా హయాంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపింది. ప్రభుత్వమే మద్యందుకాణాలు నడిపిస్తే లంచాలు ఎక్కడివి. లిక్కర్ కుంభకోణాలు ఇప్పుడు టీడీపీ చేస్తోందని అయన మండిపడ్డారు. ఇప్పుడు ప్రతి మద్యం షాపులో పర్మిట్ రూమ్లు వచ్చాయి. బియ్యం డోర్ డెలివరీ ఆపి లిక్కర్ డోర్ డెలివరీ చేస్తున్నారు. ఇప్పుడు ఎంఆర్పీ కన్నా ఎక్కువ రేట్లకు లిక్కర్ అమ్మకాలు జరుగుతున్నాయి. ఎవరి పాలసీలో లంచాలకు ఆస్కారం

## గ్రామ పాలన అధికారుల పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకుఏర్పాట్లు

సిద్దిపేట మే 22, (న్యూస్ పల్స్)గ్రామ పాలన అధికారుల పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకుఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మానుచౌదరి అధికారులను ఆదేశించారుగురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రామ పాలన అధికారుల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొత్తం 142 మంది అభ్యర్థుల పరీక్ష రాయనున్నారని ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతుల కల్పనతో పాటు పరీక్ష రోజు విద్యుత్ కు అంతరాయం కలవకుండా చూడాలని, సమయానికి అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను నడపాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేసి అత్యవసర మందులను మరియు ఓఆర్ఎస్ ద్రావణంను అందుబాటులో ఉంచాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్ష నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు కాబట్టి ముందస్తు గా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని అభ్యర్థులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, ఎసిపి రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, అసోసియేట్ ప్రొఫెసర్ అయోధ్య రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ శ్రీనాథ్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ బోధనేతర ఉద్యోగులకు ఈఎస్ఐ అమలు



మహబూబ్‌నగర్ : పాలమూరు యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ అమలు చేస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ జి ఎన్ శ్రీనివాస్ తెలిపారు . గురువారం వర్సిటీ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోధనేధర సిబ్బందికి ఈఎస్ఐ అమలు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరీ శ్రేయస్సు కోరి ఈఎస్ఐ అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈఎస్ఐ అమలుతో వర్సిటీ సిబ్బంది రాష్ట్రంలోని 17 కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. బోధనేతర సిబ్బంది వేతన పెంపు సమస్యను సైతం త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తీర్మానంతో శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రిజిస్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యమే తమకు ముఖ్యమని అన్నారు. అందులో భాగంగానే ఈఎస్ఐ అమలు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.బోధనేతర సిబ్బందికి ఈఎస్ఐ అమలుపరచడంతో పాలమూరు యూనివర్సిటీ బోధ నేతర ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జే ఆర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఉద్యోగ యూనియన్ నాయకులు, వర్సిటీ ఉ పకులపతి జీఎన్ శ్రీనివాస్, రిజిస్టర్ రమేష్ బాబును పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ జి మాట్లాడుతూ ఈఎస్ఐ అమలకు ఎన్నో ఏళ్లుగా వినతి పత్రాలు అందజేస్తూ ఆందోళనలు చేపట్టామని తెలిపారు .హెల్త్ కార్డు తీసుకోవాలన్న ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం కట్టలేని పరిస్థితుల్లో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఉన్నారని వారందరికీ ఈఎస్ఐ అమలుపరచడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు పర్వతాలు, రాగిణి, కోశాధికారి రాజేందర్, కార్యవర్గ సభ్యులు సురేష్, శ్రీనివాసులు, వెంకటేష్, శ్రీనివాస్, రామకృష్ణ, యూసుఫ్, సత్యమూర్తి , రఘునందన్, రాము, శృతి ,తారకేశ్వరి, శంకర్, రవి, కిరణ్, బాలకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## 'మూడు నెలల రేషన్'కు గడువు కోరిన రాష్ట్రం

హైదరాబాద్, మే 22 (: వర్షాకాలానికి ముందే మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం నిల్వలను పెట్టుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఇప్పటికిప్పుడు సమకూర్చలేమని, మరో నెల రోజుల గడువు కావాలని కేంద్రానికి లేఖ రాసింది. అంటే మే నెలాఖరుకు కాకుండా, జూన్ ఆఖరుకు సమకూరుస్తామని లేఖలో పేర్కొంది. జూన్ నుంచి వానాకాలం మొదలవుతుందని, వరదలు, వాగులు, వంకలు పొంగటం వంటి సమస్యలు ఎదురైతే... పేద ప్రజలకు ఆహారధాన్యాలు చేరవేయడం ఇబ్బందిగా మారుతుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. జూన్, జూలై, ఆగస్టు నెలల బియ్యం కోటాను జూన్‌లోనే అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీని ప్రకారం రాష్ట్రం సుమారు 5లక్షల టన్నుల బియ్యం సమకూర్చాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో ఇప్పటికిప్పుడు మూడు నెలల కోటాను సర్దుబాటు చేయటం కష్టమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రానికి రాసిన లేఖలో రాష్ట్రంలోని పరిస్థితులను వివరించి, జూన్ ఆఖరు వరకు గడువు ఇవ్వాలని కోరింది. ఈ మేరకు జూన్‌లో ఒక నెల కోటా, జూలైలో రెండు నెలల కోటాను సరఫరా చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.



# కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి కౌంటర్

### చేసేదే చెప్తాం.. లేనిపోనిది చెప్పం మంత్రి..

నల్గొండ మే 22, (న్యూస్ పల్స్) మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొననీ కేటీఆర్ కు రాజకీయం అంటే తెలవదు. తండ్రి చాటున కొడుకుగా వచ్చి కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి మాట్లాడుతుండు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది. పేదోడి ఇంట్లో సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఐదు లక్షలతో పేదోడికి ఇల్లు కట్టిస్తున్నామని అన్నారు. కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిండు. పదేళ్ల నాటి నుండి ఎక్కడ పేదోడికి ఇల్లు కట్టలే. కట్టినా ఏ ఒక్కరికి ఇవ్వలే. తక్కువ సమయంలోనే ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తున్నాం.. మీరు 10 ఏళ్ల నుండి ఏం చేశారు. విద్యుత్ రంగంలో కూడా అప్పు చేసిన మీరు.. మేము గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ ద్వారా మోటార్లకు ఎలక్ట్రిసిటీ విద్యుత్ అందజేస్తున్నాం. అభివృద్ధిలో ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఎమ్మెల్సీలు కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 6000 కోట్లు ఆర్టీసీకి కట్టాం. ఇచ్చిన మాట ప్రకారం పేదోడికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రెండు లక్షల కోట్లు ఖర్చుపెట్టి పనికిరాని కాళేశ్వరం కట్టారు.. మూడు సంవత్సరాలు కట్టారు.. కట్టిన సంవత్సరానికి కూలిపోయింది. పదేళ్లు పట్టించుకోని ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదంతోనే ఎస్ఎల్బీసీ లో ప్రమాదం జరిగింది. ఎస్ ఎల్ బి సి ప్రమాదంలో మంత్రులు ముఖ్యమంత్రి 65 రోజులుగా సహాయక చర్యలు చేపట్టాం. అనుకూల వాతావరణ పరిస్థితులు సహకరించకపోవడంతో జరిగిన ప్రమాదంపై కూడా రాజకీయం చేయడం సరికాదు. మీ చెల్లి మీ నాన్న మీ బావ మీరందరూ కలిసి ముందుగా మీ పార్టీని చూసుకోండి. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గ్రామ స్వరాజ్యం కోసం ఎలా పాటుపడ్డారో ప్రస్తుతం మేము అలాగే ముందుకు వెళ్తున్నాం. గ్రామీణ నిరుద్యోగ యువకులకు రాజు యువ వికాసం కింద ఆదుకుంటున్నాం. తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2న ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. 119 ఇంటిగ్రేటెడ్ స్కూలు కట్టబోతున్నామని అన్నారు.

## మిస్ వరల్డ్ బ్యూటీస్.. కాళేశ్వరం మీద నోటీసులు.. ఇదే రేవంత్ రాజకీయం: కేటీఆర్



హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై చేసిన దుష్ప్రచారం తేలిపోయిందని, సుప్రీంకోర్టు సాక్షిగా నిజాలు బయటకు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఐఖీ) అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలసి కాళేశ్వరంపై చేస్తున్న దుష్ప్రచారం కూడా త్వరలో తేలిపోతుందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నికృష్టమైన, నీచమైన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణలో భవన్‌లో మీడియా ప్రతినిధులతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. 'ప్రజాపాలన పర్సంటేజీ పాలనగా మారిందని, దాన్నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ నోటీసులు. కాంగ్రెస్ పార్టీ కమిషన్లు బయటపడుతున్నాయని తెలిశాకే.. ఇప్పుడు నోటీసుల పేరిట తమాషాలు. సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై వ్యాఖ్యానించింది. జస్టిస్ ఘోష్ తన నివేదిక పూర్తయిందని, విచారణ పూర్తయిందన్నారు. అయితే కమిషన్ గడువు మళ్లీ ఎందుకు పొడిగించారో ప్రభుత్వం చెప్పాలి. కాళేశ్వరం నోటీసులు ఇప్పటిదాకా నేరుగా అందినట్టు సమాచారం లేదు. అందిన తర్వాత ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటాం.కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్ని బ్యారేజీలను కూలగొట్టి మళ్లీ టెండర్లు పిలిచి, 20 నుంచి 30 శాతం కమిషన్లు తీసుకోవాలన్నదే అసలు ఏజెండా. సుప్రీంకోర్టుకు కాళేశ్వరం ప్రాధాన్యత, గొప్పతనం అర్థమైంది.సెంట్రల్ వాటర్ కమిషన్‌కు అర్థమైంది, అందుకే 'ఇరిగేషన్ మార్వెల్' అన్నారు. న్యాయమూర్తులకు అర్థమవుతుంది, కానీ ఇక్కడ అధికారంలో ఉన్న అజ్ఞాని ముఖ్యమంత్రికి అర్థమవడం లేదు. పాలమూరు-రంగారెడ్డిపై ముఖ్యమంత్రి చేసిన కుట్రలు విఫలమయ్యాయి. పాలమూరు-రంగారెడ్డిని వెంటనే పూర్తిచేసి మహబూబ్‌నగర్ ప్రజలకు సాగునీరు ఇవ్వాలని ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నాం. పాలమూరు బిడ్డను అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టును ఎందుకు పక్కన పెట్టారు?. పాలమూరులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పినట్టే, కాళేశ్వరంపైన కూడా స్పష్టమైన తీర్పులు వస్తాయి. కాళేశ్వరం ప్రాధాన్యతను ప్రజలకు, ఈ మూర్ఖ కాంగ్రెస్ నాయకులకు అర్థమయ్యేలా చెబుతాయి.

# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌పై జైశంకర్ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జై శంకర్ (తాజాగా స్పందించారు. ఈ దాడి కశ్మీర్‌లో పర్యాటకాన్ని దెబ్బతీసే, మతపరమైన విభేదాలను రెచ్చగొట్టే లక్ష్యంతో జరిగిన 'అనాగరిక' చర్యగా అభివర్ణించారు. డెన్మార్క్, నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి.. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పాకిస్థాన్, ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ పై సంచలన ఆరోపణలు చేశారు. మునీర్ తీవ్రమైన మతపరమైన దృక్పథంతో నడిచే వ్యక్తి అని విమర్శించారు.'పహల్గాంలో జరిగిన దాడిలో లష్కరే ఉగ్రవాదులు మతం నిర్ధరించుకున్న తర్వాత కుటుంబ సభ్యుల ముందే 26 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ముందుకుతెచ్చారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన పర్యాటక రంగాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే ఈ దాడి జరిగింది' అని అన్నారు.మరోవైపు పాక్ సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిమ్ మునీర్‌కి ఫీల్డ్ మార్షల్‌గా పాక్ ప్రభుత్వం పదోన్నతి కల్పించిన విషయం తెలిసిందే. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. భారత్‌తో పోరులో పాక్ బలగాలను ముందుండి నడిపించినందుకే ఆయన ప్రమోషన్ ఇచ్చినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి.ఫీల్డ్ మార్షల్ అన్నది పాక్‌లో అత్యున్నత మిలిటరీ ర్యాంకు. పాక్‌లో ఈ హోదా పొందిన రెండో వ్యక్తి మునీరే కావడం విశేషం. ఇంతకుముందు 1959లో జనరల్ ఆయుబ్ ఖాన్‌కు ఫీల్డ్ మార్షల్ హోదా కట్టబెట్టారు. 2022 నవంబర్‌లో ఆర్మీ చీఫ్‌గా మునీర్ బాధ్యతలు చేపట్టారు. మునీర్‌కు ఆ దేశ సుప్రీంకోర్టు ఇటీవలే మరిన్ని అధికారాలు కల్పించింది. మిలిటరీ కోర్టుల్లో పౌరులను విచారించేందుకు అనుమతించింది. తాజాగా ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి లభించడంతో మునీర్ ప్రాబల్యం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

# సనత్‌నగర్ టిమ్స్‌కు ఆరోగ్య కార్యదర్శి

### అధికారులతో కలిసి ఆస్పత్రి నిర్మాణ పనుల పరిశీలన


హైదరాబాద్, మే 22: తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆయా శాఖల ఉన్నత అధికారులంతా ఆస్పత్రుల నిర్మాణ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. దీంతో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్థు నేతృత్వంలో అధికారుల బృందం సనత్ నగర్ టిమ్స్‌ను సందర్శించింది. ఆస్పత్రి నిర్మాణ పనులను అధికారులు పరిశీలించి అక్కడే నిర్వహించిన సమీక్షలో వివిధ శాఖల మధ్య సమన్వయంతో మిగిలిన పనుల వేగవంతం చేయడానికి అవసరమైన నిర్మాణాత్మక కార్యాచరణ రూపొందించారు. ఆస్పత్రిలో క్లినికల్, మౌలిక వసతుల కల్పన ఎలా ఉండాలన్న అంశంపై నిమ్స్‌తోపాటు ఏఐజీ, యశోద, కిమ్స్‌లకు చెందిన సీనియర్ వైద్యుల బృందం అధికారులకు సూచనలు అందించింది. టిమ్స్‌ను సందర్శించిన వారిలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, డీఎంఈ నరేంద్ర కుమార్, టిమ్స్ నోడల్ అధికారులున్నారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న మారణహోమాన్ని ఆపాలి: బీకేఎంయూ నేత వెంకట్రాములు



హైదరాబాద్: ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న మారణహోమాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. ఈ మారణహోమాన్ని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని కోరారు. హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నారాయణ పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అడవుల్లో సాయుధ పోలీస్ ధళాలు ఎన్‌కౌంటర్ పేరుతో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో సహా 27 మందిని కాల్చి చంపడం దుర్మార్గంగా ఉందన్నారు. కేశవరావు వరంగల్ ఆర్ఈసీలో ఎంటెక్ చదువుతున్న రోజుల్లో విప్లవ సిద్ధాంతాల వైపు ఆకర్షితుడై అజ్ఞాతం లోకివెళ్లారని, సుదీర్ఘకాలం పాటు నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశాడన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ ప్రకటించినా, అనేక రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు కేంద్రప్రభుత్వానికి ఆపరేషన్ కగార్ ఆపి, శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేసినప్పటికీ.. చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లే ఉందని విమర్శించారు.వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్ర హోంమంత్రి ప్రకటించడం నిరంకుశ ఫాసిస్ట్ విధానాన్ని తెలియచేస్తుందన్నారు. శాంతి చర్చలకు సిద్ధమన్న మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం నరమేదానికి పూనుకోవడం దారుణంగా ఉందని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ నిలిపి వేసి సాయుధ మిలిటరీ దళాలను వెనక్కి పంపించాలన్నారు. ఏ సమస్యకైనా పరిష్కారమార్గం చర్చలేనన్న విషయాన్ని గుర్తించాలన్నారు. నారాయణపూర్ ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

## పంట పొలాల వద్ద ప్రమాదకరంగా విద్యుత్ తీగలు.. ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



బజార్ హత్నూర్ : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని పంట పొలాల్లో విద్యుత్ తీగలు యమా పాశాలుగా మారుతున్నాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పోయి, మరికొన్ని చోట్ల నెలకు వంగి ఉండడంతో తీగలు పంట పొలాల్లో పడి వ్యవసాయ పనులకు ఆటంకం కలిగిస్తున్నాయి. చేతికి అందేలా విద్యుత్ తీగలు ఉండడంతో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని రైతులు పంట పొలాల్లో పనులు చేసుకుంటున్నారు.మరో పక్క మండల కేంద్రంలో వాడ వాడల్లో డీడీ ఆర్ కనెక్షన్లు లేక , ఉన్న ట్రాన్స్‌పార్మర్ల నుంచి విద్యుత్ కనెక్షన్లు అధికం కావడంతో ఓవర్ లోడ్ అయి కరెంట్ కోతలు అధికమవుతున్నాయి. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్యలను పరిష్కరించడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంట పొలాల్లో ఉన్న విద్యుత్ సమస్యలతో పాటు గ్రామాల్లో డీడీ ఆర్ కనెక్షన్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## గుల్జార్ హౌస్ ప్రమాదానికి అసలు కారణం ఇదే

హైదరాబాద్, మే 22: గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటనపై అసలు నిజాలను బయటపెట్టారు ఫైర్ అధికారులు ఇన్వర్టర్‌లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే గుల్జార్ హౌస్‌లో మంటలు చెలరేగినట్లు అధికారులు నిర్ధారించారు. అగ్ని ప్రమాదం జరిగిన టైంలో ఇంట్లో రెగ్యులర్ కరెంట్ ఆఫ్‌లో ఉందని.. ఇన్వర్టర్ ద్వారా సెకండరీ పవర్ సప్లై మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని హైదరాబాద్‌తో పాటు నాగపూర్‌కు చెందిన ఫైర్ ఫోరెన్సిక్ ఇంజనీర్లు నిర్ధారించారు. ఫైర్ ఎక్స్‌పర్ట్‌లు ఘటనా స్థలాన్ని పరిశీలించి పూర్తి నివేదికను ఫైర్ డీజీకి అందించనున్నారు.మరోవైపు అగ్ని ప్రమాదం జరిగాక పొగ ఎక్కువ అవడంతో కుటుంబ సభ్యులు బయటకి రాకుండా రూమ్‌లోనే ఉండి తలుపులు వేసుకున్నారు. దీంతో పొగను పీల్చి ఊపిరి ఆడకుండా పడిపోయారు. త్వరలో ఘటన స్థలానికి ఓఎన్‌జీసీ కంపెనీ బృందాలు వెళ్లనున్నాయి.కాగా.. ఈనెల 18 (ఆదివారం) తెల్లవారుజామున పాతబస్తీలోని గుల్జార్ హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ భవనంలోని మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. గత కొన్నేళ్లుగా ప్రహ్లాద్ మోదీ తన కుటుంబ సభ్యులతో కలిసి గుల్జార్ హౌస్‌లో నివాసం ఉంటున్నారు. ముందు రోజు ఓ వేడుకకు హాజరైన కుటుంబసభ్యులు అంతా కలిసి ఇంట్లోనే నిద్రించారు. ప్రమాద సమయంలో మొత్తం 21 మంది ఉన్నారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో కుటుంబసభ్యులు నిద్రలో ఉన్నారు. దీంతో ప్రమాద తీవ్ర పెరిగింది. మంటలు వ్యాపించి, దట్టమైన పొగ వ్యాపించడంతో గుర్తించిన కుటుంబసభ్యులు వెంటనే బయటకు వెళ్లేందుకు పరుగులు తీశారు. అయితే ఆ భవనంలోకి వెళ్లేందుకు ఒకే మార్గం ఉండటం.. అక్కడ మంటలు వ్యాపించడంతో వారు తిరిగి పైకి వెళ్లేందుకు ప్రయత్నించారు.అక్కడ కూడా మంటలు చెలరేగడంలో ఇంట్లో గదిలోకి వెళ్లి తలుపులు మూసుకున్నారు. దట్టమైన పొగ వ్యాపించడంతో గదిలో ఉన్న వారు ఊపిరి ఆడక అల్లాడిపోయారు. ఆ తరువాత అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు కూడా ఇంట్లోని వారిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చి ఇంట్లోకి వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న వారిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

# ఈ 3 వంటింటి పదార్థాలు వర్షాకాలంలో వ్యాధులను దూరం చేస్తాయి. రోగనిరోధకతను పెంచుతాయి




వర్షం ఆహ్లాదరమైన వాతవరణం మరియు మనస్సుకు ఆనందాన్ని ఇస్తుంది. అయితే ఆహ్లాదంతో పాటు వ్యాధులను కూడా త్వరగా ప్రబలిస్తుంది. ప్రస్తుతం, తెలుగు రాష్ట్రాల్లోనే కాదు అనేక ప్రాంతాల్లో వర్షాలు బలంగా కనిపిస్తున్నాయి మరియు తెలంగాణాలో బారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు కూడా రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. వర్షాకాలంలో చలి మరియు వర్షం అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. పిల్లలు మరియు వృద్ధులు ముఖ్యంగా ఈ అంటు వ్యాధులకు గురవుతారు. వర్షాకాలంలో జలుబు దగ్గు, ఫ్లూ, టైఫాయిడ్ లాంటివి ఎక్కువగా వచ్చే వ్యాధులు. కోటీశ్వరులకు వల వెయ్యడం ఎలా ? అమ్మాయిలకు కోచింగ్ ఇస్తున్న మహిళ అటువంటి పరిస్థితిలో మనల్ని మనం ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉంచుకోవడానికి మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యం. అందుకోసం ఆహారంలో సరైన మార్పులు చేసుకోవడం ద్వారా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవచ్చు. దీని కోసం మీరు ఆయుర్వేద పదార్థాల సహాయం తీసుకోవచ్చు. రాగి వెజిటేబుల్ పాన్‌కేక్ / ఊతప్పం చలికాలంలో నోటికి కమ్మటి రుచితో..! ఈ రోజు నుండి 35 రోజుల పాటు సవాళ్ళను ఎదుర్కోబోతున్న 6 రాశుల వారు, చాలా జాగ్రత్తగా ఉండాలి! పరిహారాలు ఈ పదార్థాల సహాయంతో, మీరు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు మరియు జ్వరం మరియు జలుబు, దగ్గు, ఫ్లూ, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి అంటు వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు. కాబట్టి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆయుర్వేద పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తులసి తులసి మన ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. తులసిని ఆయుర్వేదంలో "ది క్వీన్ ఆఫ్ హెర్బ్స్", "మదర్ మెడిసిన్ ఆఫ్ నేచర్" అని కూడా పిలుస్తారు.

తులసి ఆధ్యాత్మిక ప్రాముఖ్యతతో పాటు. దాని ఔషధ గుణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. తులసిని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో దగ్గు, ఉబ్బసం, అతిసారం, జ్వరం, విరేచనాలు, కీళ్లనొప్పులు, కంటి వ్యాధులు నివారించడంలో తులసి అద్భుతమైన ప్రయోజనాలను కలిగి ఉంది. నేటి రాశిఫలాలు: ఈ రోజు ఓ రాశి వారికి గ్రహాల స్థానం శుభప్రదంగా ఉంటుంది, కోర్కెలు నెరవేరుతాయి అల్లం వర్షాకాలంలో వ్యాధులను ఎదుర్కోవడానికి న్యాచురల్ రెమెడీ ఇది. అల్లంలో రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అల్లంలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడేటివ్ లక్షణాలు ఉంటాయి. అల్లం గొంతు నొప్పి నుండి త్వరగా ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. సాధారణ జలుబు మరియు ఫ్లూకి కారణమయ్యే రైనోవైరస్లను కూడా నిరోధిస్తుంది. 2025 వరకు కన్యారాశి వారి జీవితంలో జరిగేవి ఇవే..! ముందుగానే తెలుసుకోండి..! అల్లం-తులసి కషాయం చేయడానికి, ముందుగా తులసి ఆకులు మరియు తురిమిన అల్లంను నీటిలో 5-7 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తరువాత, తేనె మరియు నిమ్మరసంతో మిశ్రమాన్ని వడగట్టి, ఈ నీటిని గోరువెచ్చగా తాగాలి. ఈకషాయం తాగడం వల్ల వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. దాల్చినచెక్క దాల్చినచెక్క-లవంగాలను ముఖ్యంగా ఆహార తయారీలో గరం మసాలాగా ఉపయోగిస్తారు. కానీ ఈ దాల్చినచెక్క-లవంగంలో ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా, చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. దాల్చిన చెక్కలో పాలీఫెనాల్స్ మరియు ప్రోయాంతోసైనిడిన్స్ మరియు యాంటీఆక్సిడెంట్ పుష్కలంగా ఉన్నాయి. ఇంకా సిన్నమైల్ అసిటేట్, సిన్నమైల్ ఆల్కహాల్ వంటి ముఖ్యమైన నూనెలు కూడా ఉన్నాయి. ఇవి యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలతో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. కాబట్టి, లవంగం-దాల్చిన చెక్క డికాషన్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ కషాయం చేయడానికి, ముందుగా ఒక పాన్‌లో ఒక దాల్చిన చెక్క మరియు నాలుగు-ఐదు లవంగాలను తీసుకోండి. ఈ రెండు పదార్థాలను నీటిలో 10 నిమిషాలు ఉడకబెట్టండి. తరువాత, ఈ మిశ్రమాన్ని నీటిలో ఫిల్టర్ చేయండి. ఇప్పుడు 1 టీస్పూన్ తేనె మరియు నిమ్మరసం కలపండి మరియు ఈ సారం త్రాగాలి. ఈ డికాషన్ తాగడం వల్ల జ్వరం-జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు మన శరీరంలో రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది.

# నోరు శుభ్రంగా లేకపోయినా హార్ట్ అటాక్ వస్తుంది..జాగ్రత్త!

ఆరోగ్య పరంగా ఈ మధ్య కాలంలో ఎక్కువ వినిపిస్తున్ ఆరోగ్య సమస్య హార్ట్ అటాక్. ఎక్కడ చూసిన హార్ట్ అటాక్ మరణాలు. గతంలో వృద్ధులు మరియు గుండె జబ్బులఉన్న వారికి మాత్రమే హార్ట్ అటాక్ వచ్చేంది. దానికి కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాలతో బ్రతికేవారు. కానీ ప్రస్తుతం కాలంలో హార్ట్ అటాక్ అంటనే చావు. సైలెంట్ లక్షణాలతో హార్ట్ అటాక్ తో చనిపోయే వారికి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఏటా మిలియన్ల కొద్ది గుండెపోటుతో చనిపోతున్నారు. గుండెపోటు మరణాలలో రుమాటిక్ హార్ట్ డిసీజ్ , కరోనరీ హార్ట్ డిసీజ్ ద్వారా చనిపోతున్నారు. మయోకార్డియల్ ఇన్ఫార్జన్ అని పిలవబడే గుండెపోటు సమయంలో గుండ కండరాలకు తగినంత రక్తం ప్రసరించని కారణంగా గుండె పోటు వస్తుంది. గుండెపోటు యొక్క లక్షణాలను సకాలంలో గుర్తించడం మరియు తగిన చర్యలు తీసుకోవడం ద్వారా, మీరు ఈ తీవ్రమైన సమస్య కారణంగా మీ జీవితాన్ని కోల్పోకుండా నివారించవచ్చు. మీకు తెలుసా, హార్ట్ అటాక్ కు ముందు, ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి అనేక ఇతర లక్షణాలు కూడా దంతాలు మరియు చిగుళ్ళలో కనిపిస్తాయి. గుండెపోటు సమయంలో దంతాలు మరియు చిగుళ్ళలో కనిపించే లక్షణాల గురించి ఇక్కడ తెలుసుకుందాం. అప్త్రతిఞెవని ఊజీనిటతి హైదరాబాదీ స్పెషల్ చికెన్ హండీ..చూస్తుంటేనే నోరూరుతోంది కాదా..టేస్ట్ కూడా అంతే.. గుండెపోటుకు కారణాలు ఆహారం మరియు జీవనశైలి లోపాలు, ధూమపానం, మద్యపానం వంటి అనేక పరిస్థితులు గుండెపోటుకు కారకాలు. గుండెపోటు లక్షణాలు ముందుగా గుర్తించినట్లైతే సరైన సమయంలో వైద్యుల సలహాలు జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాధకరమై సమస్యను నివారించవచ్చు. గుండె పోటు అంటే ఛాతీ నొప్పి భుజయం నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మెడ, దవడ,చేతులు, పొత్తికడుపులో నొప్పి ఇలాంటి లక్షణాలే ఇప్పటి వరకు మనకు తెలిసినవి. కానీ మీకు తెలుసా గుండె పోటు లక్షణాలు నోట్లో కూడా కనబడుతాయి. దంతాలు చిగుళ్ళలో మురికి కారణంగా గుండె సిరలు బ్లాక్ అయ్యే ప్రమాదం ఉంది. దాంతో గుండె జబ్బులు వస్తాయి. చిగుళ్ళు మరియు దంతాలలో హార్ట్ అటాక్ లక్షణాలు దంత క్షయం మరియు చిగుళ్ళ సమస్యలకు హార్ట్ అటాక్ కు మధ్య సంబంధం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అందుకు కారణం నోటి అపరిశుభ్రత లేదా సరియైన శుభ్రత పాటించకపోవడం. దంతాలలో చిగుళ్లలో పేరుకుపోయిన మురికి నోటి అపరిశుభ్రత కారణంగా గట్ మైక్రోబయోమ్‌ను నాశనం చేస్తుంది. ఆంజినా పెక్టోరిస్ అంటే దంతాలలో



తీవ్రమైన నొప్పి చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం దంతాల్లో సెన్సిటివిటి దంతాల నొప్పి తరుచూగా వస్తుండటం, మెడిసిన్ తీసుకున్న తగ్గకపోవడం ఆహారం తినేటప్పుడు తీవ్రమైన పంటినొప్పి పంటి నొప్పితో చెమటలు పట్టడం పంటినొప్పి వల్ల చలి జ్వరం వణుకు అనంత్ రాధికా అంబానీల గిఫ్టులు తెలిస్తే షాక్ కావాల్సిందే.. నీతా అంబానీ రాధికకు ఇచ్చిన నెక్లెస్ ధర..!!! నోటి ఆరోగ్యం గుండెను ఎలా ప్రభావితం చేస్తుంది? గుండె జబ్బులు వాస్కులర్ నరాలు బ్లాక్ అవ్వడం వల్ల సమస్యలు వస్తాయి. గుండెకు సంబంధించిన ధమని నుండి రక్తాన్ని శరీరంలో ఇతర అవయవాలకు పంపిణీ చేసే ధమనులు నోటి నరాలకు రక్తప్రసరణ అడ్డుకోవడం వల్ల గుండెజబ్బులు పెరుగుతాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నోటి ఆరోగ్యం ద్వారా హార్ట్ అటాక్ రాకుండా ఉండాలంటే ఈ విషయాలు గుర్తుంచుకోవాలి. నోట్లో దంతాలు చిగుళ్ళ సమస్య ఉంటే వెంటనే చికిత్స చేయించుకోవాలి. ఇది నోట్లో బ్యాక్టీరియాను తగ్గించి నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని హార్వర్డ్ నిపుణులు సలహా ఇస్తున్నారు. నోటి అనారోగ్య వల్ల స్ట్రోక్ గుండెజబ్బులు 5 రెట్లు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే గుండె జబ్బులు ఉన్న చాలా మందికి చిగుళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగని చిగుళ్ల వ్యాధి ఉన్న వారందరికీ గుండె సమస్యలు ఉండవని హార్వర్డ్ నిపుణులు అంటున్నారు.

# రెండు మూడు నెలలు గ్యాస్ ను ఆదా చేయడానికి సులభమైన మార్గాలు..

ఇంట్లో వంట చేయడానికి ఎల్‌పీజీ సిలిండర్‌ను ఉపయోగిస్తాం. ఒకసారి మనం కొత్త సిలిండర్ అయిపోకముందే ఆర్డర్ చేస్తే ఆ సిలిండర్ అయిపోకముందే మనకు తెలిసిపోతుంది. కొంతమందికి నెల రోజుల పాటు ఎల్ పీజీ సిలిండర్ వస్తుంది, మరికొందరికి రెండు నెలలు కూడా సిలిండర్ వస్తుంది. సిలిండర్లు వాడే విధానాన్ని బట్టి కూడా రోజులు మారుతూ ఉంటాయి. ఇటీవల నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న సంగతి తెలిసిందే. సేమియా ఊతప్పం.. చిటికెలో రెడీ.. ఇలా చేస్తే క్రిస్పీగా టేస్టీగా వస్తాయ్..! కూరగాయల నుంచి అన్నీ ఇప్పుడు ఖరీదైనవి. అలాగే ఎల్‌పీజీ సిలిండర్ ధర కూడా నెల మొదటి రోజున సవరించబడింది. కొన్నేళ్లతో పోలిస్తే ఈ ఎల్‌పీజీ సిలిండర్ వాడుతున్న వారి సంఖ్య కూడా పెరగడంతో పాటు ధర కూడా విపరీతంగా పెరిగింది. ఈ పరిహారం పాటిస్తే.. మీరు పట్టిందల్లా బంగారమే..! సమస్యలన్నీ తొలగిపోతాయ్..! కరెంట్ తో కామిడీ చేస్తే ఫలితం వేరుగా ఉంటుంది, షార్ట్ సర్క్యూట్ ఎలా అవుతుందో తెలుసా ? అయితే ఎక్కువ కాలం సిలిండర్‌ను ఉపయోగించడం కూడా తెలివైన పని. కొన్నిసార్లు గ్యాస్ త్వరగా అయిపోతుంది. కొన్నిసార్లు ఇది ఎక్కువ రోజులు ఉటుంది. అయితే ఈ ఎల్ పీజీ గ్యాస్ ఎక్కువ కాలం ఉండేలా అంటే ఏం చేయాలి? అనే చిట్కాలు తెలుసుకోండి. రెగ్యులేటర్ ఆఫ్ చేయడం చాలా మంది వంట చేసిన తర్వాత రెగ్యులేటర్‌ను ఆఫ్ చెయ్యరు. దానికి బదులుగా గ్యాస్ ఆన్ లోనే ఉంటుంది. గ్యాస్ స్టవ్‌లో మాత్రమే ఆఫ్ చేస్తారు. ఇలా చేయడం వల్ల గ్యాస్ లీకేజీ అవుతుంది. అంటే మీరు గ్యాస్ ఆఫ్ చేసినా చిన్నపాటి గ్యాస్ లీక్ అయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల సిలిండర్ చాలా త్వరగా అయిపోతుంది. ప్రెషర్ కుక్కర్ ఉపయోగించండి వంట చేసేటప్పుడు ప్రెషర్ కుక్కర్ వాడటం మంచిది. వంట చేసే సమయం తగ్గుతుంది. చాలా వరకు సాధ్యమైనప్పుడల్లా ప్రెజర్ కుక్కర్‌ని ఉపయోగించండి. మళ్ళీ ఉడుకుతున్నప్పుడు, పాత్రను మూసివేసి ఉడికించాలి. ఇది చాలా త్వరగా ఉడికించగలదు. మీకు గ్యాస్ కూడా ఆదా అవుతుంది. బర్నర్‌ని మారుస్తూ ఉండండి మీరు సంవత్సరాలుగా అదే బర్నర్‌ని ఉపయోగిస్తుంటే, దాన్ని మార్చడానికి ఇదే మంచి సమయం. పాత బర్నర్లలో గ్యాస్ లీకేజీ ఎక్కువగా ఉంటుంది. అందులో చెత్త చేరి గ్యాస్ లీకేజీకి దారితీస్తుంది. అది తుప్పు పట్టినట్లయితే, బర్నర్‌ను మార్చడం వలన గ్యాస్ లీక్ కాకుండా గ్యాస్ సిలిండర్ ఎక్కువ రోజులు వచ్చే అవకాశం ఉంది. రిఫ్రిజిరేటెడ్ ఆహారన్ని మళ్లీ వేడి చేస్తున్నారా ఫ్రిజ్‌లో ఉంచిన వస్తువులను ఒక్కసారిగా బయటకు తీసి స్టవ్‌పై పెట్టకండి. ఫ్రిజ్‌లో ఉంచిన పదార్థాలను బయటకు తీసి కొంతసేపు ఉంచి స్టవ్‌పై పెట్టి వేడి చేయాలి. ఎందుకంటే ఫ్రిజ్ లోంచి తీసిన వస్తువు వేడెక్కడానికి చాలా సమయం పడుతుంది. కాబట్టి కాసేపు బయట ఉంచి ఆతర్వాత గ్యాస్‌పై పెట్టండి. తద్వారా త్వరగా వేడి అవుతుంది. గ్యాస్ వాడకం తక్కువ అయితే గ్యాస్ ఇంకా కొన్ని రోజులు వస్తుంది. బియ్యాన్ని నానబెట్టి అన్నం వండాలి మీరు మీ రోజువారీ వంటలో సాంబార్ చేయడానికి పప్పులను ఉపయోగిస్తారు. అలాగే రోజూ అన్నం చేస్తే బియ్యాన్ని ఉడికించే ముందు కనీసం 15 నిమిషాల పాటు నీళ్లలో నానబెట్టాలి. ఇలా చేస్తే అన్నం త్వరగా ఉడకుతుంది. నానబెట్టిన బియ్యం త్వరగా ఉడుకుతుంది. ఇలాంటి చిట్కాలతో గ్యాస్‌ను ఆదా చేయవచ్చు. ఇలా ఒక నెల పాటు కంటిన్యూగా చేస్తే గ్యాస్ ఆదా అవుతుందని మీరు కచ్చితంగా గమనించవచ్చు.


# వృద్ధాప్యం మిమ్మల్ని బాధించదు! శాస్త్రవేత్తలు మానవ కణాలలో ప్రత్యేక ప్రోటీన్‌ను కనుగొన్నారు,




పెరుగుతున్న వయస్సుతో, వృద్ధాప్యం ఇబ్బంది పెట్టడం ప్రారంభమవుతుంది. వయసు పెరిగే కొద్దీ అనేక రకాల వ్యాధులు కూడా శరీరాన్ని తమ నిలయంగా మార్చుకుంటున్నాయి. మన చుట్టుపక్కల వాతావరణం, ఆహారపు అలవాట్లు, దినచర్య మరియు ఒత్తిడి చాలావరకు చిన్న వయస్సులో వృద్ధాప్యానికి కారణమవుతాయి. అయినప్పటికీ, చాలా మంది వ్యక్తులు ఎల్లప్పుడూ ఫిట్‌గా మరియు యవ్వనంగా ఉండాలని కోరుకుంటారు. వృద్ధాప్యం పెరిగి రోగాలు చుట్టుముట్టాలని ఎవరూ కోరుకోరు. ఇప్పుడు శాస్త్రవేత్తలు మానవ కణాలలో ఒక ప్రత్యేక ప్రోటీన్ యొక్క యాంటీ ఏజింగ్ ఫంక్షన్‌ను కనుగొన్నారు. ఇప్పుడు వృద్ధాప్యం ఎవరినీ ఇబ్బంది పెట్టదని ఆశించవచ్చు. ప్రో ఇన్ఫ్లమేటరీ ప్రోటీన్ మానవ కణాలలో కనిపించే ఇంటర్ ల్యూకిన్ ఎఒ 11 అనే ప్రోటీన్ కారణం అవుతుతందని సింగరపూర్ లోని డ్యూక్ ఎన్ యూఎస్ విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తలు గుర్తించారు. ఎఒ అనే ప్రోటీన్ మనిషి శరీరంలోని గుండె, కాలేయం , మూత్రపిండాలు, ఊపిరితిత్తుల జీవక్రియల మీద ప్రభావం చూపుతుందని కనుగొన్నారు. వయస్సు అయ్యిన వారిలా కనిపించడానికి ప్రధాన కారణం ప్రోటీన్ అనే కనుగొన్నారు. శరీరంలో అధిక ప్రోటీన్ పెరిగే కొద్ది పొట్ట కాలేయంలో కొవ్వు పేరుకుపోయి, బరువు పెరుగుతారు. ఇది వయస్సుతో పాటు జరగడం వల్ల శరీరం దృఢత్వాన్ని తగ్గిస్తుంది. దాంతో వయస్సైన వారిలా కనబడుతారు. సేమియా ఊతప్పం.. చిటికెలో రెడీ.. ఇలా చేస్తే క్రిస్పీగా టేస్టీగా వస్తాయ్..! జొన్న కిచిడీ.. జొన్న రొట్టె బోర్ అనుకున్నవాళ్లు ఇది చేసుకొని తింటే ఆహా..!! ఎలుకలపై ఎఒ-11 జరిపిన ప్రయోగంలో అవి వాటి జీవితకాలాన్ని 25వశాతం పెరిగినట్లు గుర్తించారు. ఇది ఆడ ఎలుకల్లో బలహీనత కారణంగా వ్యాధుల నుండి రక్షణ పొందినట్లు గుర్తించారు. అయితే అదే చికిత్స మగ ఎలుకల్లో 24. 9 శాతం పెరిగింది. యాంటీబాడీతో ఎఒ-11ని నిరోధించడం మధ్య వయస్కుడైన ఎలుకల జీవితకాలంపై అదే విధంగా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. 75 వారాల వయస్సు గల పురుషులు - మానవులలో దాదాపు 55 సంవత్సరాలకు సమానం - 22.5 శాతం ఎక్కువ కాలం జీవించారు, అయితే స్త్రీలలో ఈ సంఖ్య 25 శాతానికి పెరిగింది. సింగపూర్‌లోని శాస్త్రవేత్తలు ఇంటర్‌లుకిన్-11 (ఎఒ11) అనే ప్రోటీన్‌ను నిరోధించడం వల్ల ఎలుకలలో వృద్ధాప్య ప్రభావాలను నిరోధించవచ్చని, వాటి జీవితకాలం పొడిగించవచ్చని కనుగొన్నారు. కణజాలం మరియు అవయవాల పనితీరును పొడిగించడమే ఈఅధ్యయన లక్ష్యం ఐఎల్ 11 ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉంచే జోక్యాలను రూపొందించగలమని ఎన్ యూఎస్ డీన్ ప్రొఫెసర్ సథామస్ కాఫ్ అన్నారు. ఇది మన జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. శాస్త్రవేత్తలు రివర్స్ ఏజింగ్ కోసం ఐఎల్ 11 నిరోధక చికిత్స ద్వారా ఇది మానవులలో పెరుగుతున్న వయస్సు ప్రభావాలను తిప్పికొట్టడానికి పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ మిశ్రమం మానవులలో వృద్ధాప్య ప్రభావాలను తగ్గిస్తుంది. ఈ మిశ్రమం వృద్ధుడి చర్మం యువకుడిలా చేస్తుంది. ఇది చర్మాన్ని ప్రభావితం చేయడమే కాకుండా, శరీరంలోని అంతర్గత అవయవాలను కూడా నయం చేస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎలుకలు మరియు మానవ కణాలపై దాని విజయవంతమైన పరీక్షలు జరిగాయి. జులై 21 గురుపౌర్ణమి తరువాత తులా రాశివారు శుభవార్తలు వింటారు.. దశ తిరగబోతోంది..! వృద్ధాప్యం తగ్గించడం వల్ల వయస్సు పెరిగే కొద్ది వృద్దాప్య దశలో శరీర బరువు పెరిగి క్రింద పడే అవకాశం తగ్గుతాయని నిపుణులు తెలిపారు. ఈ పరిశోధన ముఖ్య ఉద్యేషం ప్రంపచలోని ప్రజలు ఆరోగ్యంగా జీవించడానికి ఐఎల్ 11 చికిత్స ప్రతి ఒక్కరికీ ఉపయోపడే విధంగా చేయాలన్నదే మా లక్ష్యం అని ఈ పరిశోధనలో తెలిపారు. నిరాకరణ : ఇక్కడ అందించిన సమాచారం సాధారణ అంచనాలు మరియు ఇంటర్నెట్ నుండి పొందిన సమాచారంపై ఆధారపడి ఉంటుంది. తెలుగు బోల్డ్‌స్కీ దీనిని ధృవీకరించలేదు. ఇలాంటి పనులు చేసే ముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

# ఈ డైట్ ఫాలో అయితే.. సంతానలేమి సమస్యకు చెక్.. ఫర్టిలిటీ సెంటర్లు అవసరమే లేదు..!

సంతానలేమి సమస్యలు ఇప్పుడు విపరీతంగా పెరిగిపో?య్. అధికారిక మెడికల్ లెక్కల ప్రకారం 40 శాతం మందికి పిల్లలు కలగడం లేదని రిపోర్టులు వస్తున్నాయ్. సమస్య వుందని తెలియగానే చాలా మంది పదుల సంఖ్యలో ఆసుపత్రులకు తిరిగి లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఒక్కో జంట సంతానలేమి సమస్యకు సుమారు 5 నుంచి 6 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో కూడా మీకు సంతానం కలిగేటట్లు చేస్తామని అనేక ఫర్టిలిటీ సెంటర్లు ఇబ్బడి ముబ్బడిగా యాడ్లు ఇస్తున్నాయ్. మందులతో, ల్యాబరేటరీలతో కాకుండా సహజంగా సంతానలేమి సమస్యను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఆహార అలవాట్లను, జీవన విధానాన్ని కొంత వరకు మార్చుకుంటే గనుక సంతానలేమి సమస్యను తగ్గించుకోవచ్చు. ఈ రోజు నుండి 35 రోజుల పాటు సవాళ్ళను ఎదుర్కోబోతున్న 6 రాశుల వారు, చాలా జాగ్రత్తగా ఉండాలి! పరిహారాలు అధిక బరువు పెరగడం కూడా సంతానలేమికి కారణంగా చెబుతున్నారు. బరువు ఎక్కువగా వుంటే ఈస్ట్రోజెన్ హార్మోన్ వున్నా పనిచేయకుండా అయిపోతుంది. ఇన్సులిన్ రెసిస్టెన్స్ వుండడం వల్ల, ఈస్ట్రోజెన్ రెసిస్టెన్స్ వుండడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. బరువు ఎక్కువగా వున్న వారికి వీర్య కణాలు వంకరగా అయిపోతాయ్. సరైన పరిమాణంలో వీర్యం వుండదు. జీవిన విధానాన్ని మార్చుకుంటే న్యాచురల్ పద్ధతిలో ఈ సంతానలేమి సమస్యకు చెక్ పెట్టువచ్చు. కెమెరాకు చిక్కిన అరుదైన తెగ.. అమెజాన్ అడవుల్లో ఇప్పటికీ



ఆదిమానవ సంస్కృతి..! ఈ ఐదు కారణాలతో ఇద్దరి జీవితాలు సర్వనాశనమే.. ఉదయం లేవగానే గ్యాప్ తీసుకుంటే లీటరునర నీళ్లు తాగి రెండు సార్లు మోషన్ వెళ్లే విధంగా చూసుకోవాలి. దంపతులిద్దరూ కాఫీ, టీలు తాగే అలవాటు వుంటే మానివేయాలి. కాఫీ టీలకు బదులుగా వెజిటేబుల్ జ్యూస్ లేదంటే పళ్ల రసాన్ని తీసుకోవాలి. ఈ జ్యూస్‌లు అటు మహిళలల్లో ఓవరీస్‌కు, ఇటు పురుషుల్లో టెస్టికల్స్‌ను మంచి పోషకాలను అందిస్తుంది. ఉదయం 7 నుంచి 9 మధ్యలో ఇలాంటి ఫ్రూట్ లేదంటే కూరగాయల జ్యూస్‌లను కచ్చితంగా తీసుకోవాలి. జ్యూస్‌లు తాగిన తరువాత మొలకెత్తిన గింజలను తీసుకోవాలి. మొలకెత్తిన విత్తనాల్లో పోషకాలు మెండుగా వుంటాయ్. మెలకెత్తిన పెసర్లు, మొలకెత్తిన చెనగలను తీసుకోవాలి. గుప్పెడు మొలకెత్తిన పెసర్లు తింటే పోషకాలు కావలసినంతగా అందుతాయ్. రోజూ ఇలాగే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను తీసుకోవాలి. సంతానం కలిగే వరకు ఇడ్లీ, దోశ లాంటి టిఫిన్స్ ను తినడం ఆపివేయాలి. జులై 21 గురుపౌర్ణమి తరువాత తులా రాశివారు శుభవార్తలు వింటారు.. దశ తిరగబోతోంది..! ఇక మధ్యాహ్నం భోజనంలో రెండు పుల్కాలను ఆకుకూరతో, మరో కూరగాయల కూరతో తీసుకోవాలి. సోయా చిక్కుడు గింజలను ఉడకబెట్టి కూరలో వేసుకొని తినడం వల్ల మహిళల్లో ఈస్ట్రోజెన్ స్థాయి పెరుగుతుంది. మధ్యాహ్నం అన్నాన్ని తినకుండా పుల్కాలు, ఆకుకూరలను మాత్రమే తీసుకోవాలి. దీంతో పాటు ఒక కప్పు పెరుగును తీసుకోవచ్చు. కోర్కెలు నెరవేరుతాయి సాయంత్రం 5 నుంచి 5.30 మధ్యలో ఒక గ్లాసు పళ్ల రసాన్ని తీసుకోవాలి. ఇక రాత్రి 7 నుంచి 7.30 మధ్యలో డ్రై ఫ్రూట్స్‌ను గుప్పెడంత తీసుకోవాలి. మీకు వీలు కలిగితే వీటిని ఉదయాన్నే నీళ్లల్లో నానబెట్టుకొని సాయంత్రం 7 గంటల సమయంలో తినవచ్చు. ఇలా చేయడం వల్ల పురుషుల్లో వీర్యకణాలు కూడా బాగా పెరుగుతాయ్. ఇలా ఆహార నియమాలు పాటించడం వల్ల బరువు తగ్గడమే కాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలు, సంతాన కలగడానికి కావాల్సిన పోషకాలు కూడా మెండుగా అందుతాయ్. బయట ఫర్టిలిటీ సెంటర్లకు లక్షలు ఖర్చు చేయకుండా ఇలా సహజమైన పద్ధతిని ఒక ఆరునెలలు పాటిస్తే 1 సంవత్సరం లోపే కచ్చితంగా మీకు సంతానం కలుగుతుంది. ఈ సహజమైన పద్ధతిలో కూడా ఫెయిల్ అయితే అప్పుడు ఔషదాల ద్వారా సంతానాన్ని కలిగించుకునే ప్రయత్నం చేయాలి. మంచి హార్మోనల్ డైట్ తీసుకోవడం వల్ల మీకు ఎలాంటి నష్టం కలగదు.




# వీరమల్లు 'అసుర హననం'.. బజ్ రగిలింది!



'హరిహర వీరమల్లు' సినిమా మెల్లమెల్లగా మళ్ళీ భారీ బజ్ క్రియేట్ చేస్తోంది. వరుసగా వాయిదాలు పడుతూ వస్తోన్న ఈ సినిమా ఎట్టకేలకు రిలీజ్ టార్గెట్ ను సెట్ చేసుకొని ప్రమోషన్స్ స్టార్ట్ చేసేసింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఈ సినిమాలో బాబీ డియోల్, నిధి అగర్వాల్, నోరా ఫతేహి వంటి స్టార్ కాస్ట్‌తో రూపొందుతోంది. ఈ సినిమా జూన్ 12 విడుదల కానుంది. ఈ నేపథ్యంలో, సినిమా యొక్క ప్రమోషన్స్ అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి. సినిమా నుంచి మూడవ సింగిల్ 'అసుర హననం' ఈరోజు విడుదలైంది. ఈ పాట లిరిక్స్, ఎంఎం కీరవాణి కంపోజింగ్ కు పర్ఫెక్ట్ సింక్ అయ్యింది. పాటలో పవన్ కళ్యాణ్ యొక్క పవర్‌ఫుల్ ప్రెజెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు అభిమానులను ఫిదా చేశాయి. 'అసుర హననం' పాట లిరిక్స్ గోసాల రాంబాబు అందించారు. అలాగే కాలభైరవ, సాయి, చరణ్ భాస్కరుని, లోకేశ్వర్, హైమత్ కలిసి ఆలపించారు. హరిహర వీరమల్లు సినిమా యొక్క కాన్సెప్ట్, స్టోరీ డీటైల్స్ అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి. ఈ సినిమా వీరమల్లు అనే వారియర్ యొక్క జీవిత కథను చూపిస్తుంది. ఈ సినిమా లోపల ధర్మ యుద్ధం కోసం పోరాడుతూ, ఒక లెగసీని సృష్టిస్తూ వీరమల్లు యొక్క ప్రయాణాన్ని చూపిస్తుంది. 16వ శతాబ్దంలోని మొఘల్ సామ్రాజ్యాన్ని కూడా సినిమాలో బ్యాక్ డ్రాప్ స్టోరీగా ప్రజెంట్ చేయనున్నారు. మొదట క్రిష్ దర్శకత్వంలో మొదలైన ఈ సినిమా, చివరికి జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ఫినిష్ అయ్యింది. ఈ మార్పు సినిమాకు ఎంతవరకు హెల్ప్ అవుతుందో చూడాలి ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్‌లోనే హై వోల్టేజ్ సన్నివేశాలు సెకండ్ పార్ట్‌పై అంచనాలు పెంచేలా ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు. ఇక కీరవాణి సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిల్వనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే మూడు సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఇక మరో సాంగ్ ని కూడా త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనున్నట్లు చెబుతున్నారు. ఏదేమైనా హరిహర వీరమల్లు రిలీజ్ సమయానికి మంచి హైప్ క్రియేట్ చేసుకునేలా వెళుతోంది.

# హాలీవుడ్ ఎంట్రీతో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సర్ ప్రైజ్!




బాలీవుడ్ తరహాలోనే యంగ్ టైగర్ ఎన్టీర్ హాలీవుడ్ ఎంట్రీ కూడా ప్లాన్ చేస్తున్నాడా? తారక్ నుంచి అభిమానులు మరో బిగ్ సర్ ప్రైజ్ ఆశించ వచ్చా? అంటే అవుననే ప్రచారం బాలీవుడ్ మీడియాలో మొదలైంది. తారక్ 'వార్ 2'తో బాలీవుడ్ లో లాంచ్ అవుతాడని అస్సలు ఊహించలేదు. ఆయన నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన కూడా రాలేదు. నేరుగా 'వార్ 2' సెట్స్ లో జాయిన్ అయిన తర్వాతే విషయం అర్థమైంది. అదీ హీరోగా కాకుండా తారక్ అక్కడ ప్రతి నాయకుడి పాత్రలో కనిపించడం అన్నది అభిమానులకు బిగ్ షాక్. దీంతో ఆ పాత్ర ఎలా ఉంటుందని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దానికి తెర పడా లంటే ఆగస్టు వరకూ వెయిట్ చేయాల్సిందే. ఇక టైగర్ హాలీవుడ్ ఎంట్రీ విషయానికి వస్తే ఈ మధ్య తారక్ హాలీ వుడ్ నటులతో రెగ్యులర్ గా టచ్ లో ఉన్నట్లు వినిపిస్తుంది. 'బ్లాంక్ పాంథర్' నటుడు మైఖెల్ జోర్డాన్ తో తారక్ కి మంచి స్నేహం ఉంది.'నాటు నాటు నాటు' పాటకు ఆస్కార్ వచ్చిన సమయంలో స్నేహితుడు తారక్ గురించి ప్రత్యేకమైన పోస్ట్ పెట్టి తమ మధ్య బాండింగ్ ని రివీల్ చేసాడు. అప్పుడే ఇద్దరు ఎంత క్లోజ్ అన్నది అర్థమైంది. తాజాగా తారక్ మళ్లీ మైఖెల్ కి టచ్ లోకి వెళ్లడంతో పాటు కొంత మంది హాలీవుడ్ మేకర్స్ తోనే తారక్ మాట మంతి చేసినట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తారక్ కు ఇష్టమైన గేమ్ ఏంటి? అన్నది ఇంతవరకూ ఎవరూ తెలియదు. ఈ విషయాన్ని కూడా మైఖెల్ బాస్కెట్ బాల్ అంటూ సమాధానం ఇచ్చాడు. ఈ ప్రచారం నేపథ్యంలో తారక్ హాలీవుడ్ కి వెళ్లాలంటూ అభిమానులు కూడా పోస్టులు షురూ చేస్తున్నారు. ఇంతటి ప్రతిభా వంతుడు భారత్ కే పరిమితం కాకూడదని ప్రపంచ దేశాల్ని తన నటనతో మెప్పించాలని ఆశిస్తున్నారు. ఈ ప్రచారం నిజమవ్వాలని ఆశిద్దాం.


# బాలీవుడ్ రాశీఖన్నా తాట తీస్తుందా?



అందాల రాశీఖన్నా టాలీవుడ్ లో సినిమాలు చేసినంత కాలం పెద్దగా కష్టపడింది లేదు. వచ్చిన పాత్రలు కూడా శక్తివంతమైనవి కాదు. హీరో సరసన రొమాంటిక్ సన్నివేశాలకు...పాటలకు తప్ప! రాశీఖన్నా నటిగా ఆరితేరింది లేదు. కాలక్రమంలో తెలుగులో అవకాశాలు కూడా తగ్గాయి. దీంతో రెండేళ్లగా కోలీవుడ్, బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తోంది. గత ఏడాది రిలీజ్ అయిన 'ది సబర్మతి రిపోర్టు'లో రిపోర్టర్ పాత్ర పోషించింది. రాశీ కెరీర్ మొత్తంలో గొప్ప రోల్ ఇది.చాలెంజ్ తో కూడిన పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలందుకుంది. 'యోధ', 'సర్దార్' లాంటి చిత్రాల్లోనూ బలమైన పాత్రలు పోషించింది. ఈ పాత్రల కోసం అమ్మడు ప్రత్యకంగా సన్నధమైంది. చిత్రీకరణకు ముందు అవసరమైన వర్క్ షాపుల్లో పాల్గొంది. లుక్ పరంగా కొన్ని మార్పులు తీసుకొచ్చింది. ప్రస్తుతం రాశీ లుక్ లో చాలా మార్పులొచ్చాయి. టాలీవుడ్ లో ఉన్నంత కాలం బొద్దుగానే కనిపించింది. కానీ హిందీ పరిశ్రమ మాత్రం అమ్మడి తాట తీసిందనే చెప్పాలి. ఛాలెంజ్ విసిరే పాత్రలు రావడంతో అందుకు తగ్గట్టు నటించాల్సి వస్తోంది. దెబ్బలు తగిలినా లెక్క చేయకుండా పనిచేయడం అలవాటు చేసుకుందని నిన్నటి పోస్ట్ తో క్లారిటీ వస్తుంది. జిమ్ లో గడపాల్సిన సమయం పెంచింది. ఆన్ సెట్స్ లో రఫ్ గా నటించాల్సి వస్తే ధైర్యంగా ముందుకెళ్తుంది. బాలీవుడ్ ఇంత డేరింగ్ తో పనిచేయకపోతే పక్కన బెట్టేస్తారు. కొత్త అవకాశాలివ్వడానికి అక్కడ నిర్మాతలు ఆలోచిస్తారు. ఇవన్నీ గుర్తించే రాశీఖన్నా కూడా ఇన్నిరకాల మార్పులు తీసుకొచ్చింది. రాశీఖన్నా 'వార్' లాంటి భారీ యాక్షన్ చిత్రాలు చేయాలన్నది అమ్మడి డ్రీమ్. అలాంటి సినిమాలు చేయాలంటే? మరింత కఠినంగా పని చేయాల్సి ఉంటుంది. అందుకు అమ్మడు కూడా ప్రిపేర్డ్ గానే ఉన్నట్లు కనిపిస్తుంది.



# తన పోస్టుతో అందరినీ ఆకర్షించిన నాని



రీసెంట్ గా హిట్3తో రూ.100 కోట్ల మార్కు ను అందుకున్న నేచురల్ స్టార్ నాని ఇప్పుడు మరోసారి అందరి దృష్టిని తనవైపు మరల్చుకున్నాడు. అయితే ఈసారి నాని అందరినీ ఆకర్షించింది తన నటనతోనో, సినిమాతోనో కాదు. తాను సోషల్ మీడియాలో చేసిన పోస్టుతో. గతాన్ని గుర్తు చేసుకుంటూ నాని ఓ స్వీట్ ఫోటోను ఇప్పుడు తన ఇన్‌స్టాలో షేర్ చేసుకున్నాడు. తన అక్క గంటా దీప్తి బర్త్ డే సందర్భంగా నాని తమ చిన్ననాటి ఫోటోను షేర్ చేయగా, ఆ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. దీప్తి కేవలం నానికి అక్కగా మాత్రమే కాకుండా తన సక్సెస్ లో కూడా ఎంతో కీలక పాత్ర పోషించింది. నిర్మాతగా నాని ఎన్నో ప్రశంసలు పొందిన కోర్టు సినిమాకు దీప్తి సహ నిర్మాతగా వ్యవహరించడంతో పాటూ ఆ సినిమాకు దీప్తి ఎంతగానో కష్టపడిందని నానినే వెల్లడించిన విషయం తెలిసిందే. హిట్ ఫ్రాంచైజ్ సక్సెస్ అవడంలో కూడా దీప్తి పాత్ర చాలానే ఉందని నాని చెప్పాడు. నాని సోదరి దీప్తి కో ప్రొడ్యూసర్ గానే కాకుండా గతంలో మీట్ క్యూట్, అనగనగా ఒక నాన్న అనే షార్ట్ ఫిల్మ్ కు దర్శకత్వం కూడా వహించి తన టాలెంట్ ను బయటపెట్టింది. దీప్తి బర్త్ డే సందర్భంగా నాని అక్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ సెలబ్రేషన్స్ ను నీతో కలిసి చేసుకోవడానికి వెయిట్ చేయలేకపోతున్నా అని దీప్తితో కలిసి ఉన్న చిన్ననాటి ఫోటోను షేర్ చేశాడు.తన సొంత బ్యానర్ ద్వారా కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ ఎంతో పేరు తెచ్చుకున్న నాని ఆ బ్యానర్ లో తన అక్క దీప్తి ను కూడా భాగం చేసి తన సక్సెస్ లో కీలకంగా మార్చుకున్నాడు. తన కెరీర్ లోని మెయిన్ పిల్లర్స్ లో తన అక్క దీప్తి కూడా ఒకరని నాని ఎప్పుడూ చెప్తూ ఉంటాడు. ఈ పోస్ట్ కు నాని ఫ్యాన్స్ దీప్తికి విషెస్ తెలుపుతూ, నాని హీరోగా, నిర్మాతగానే కాదు, ఫ్యామిలీ మెంబర్ గా కూడా మంచి విలువలు పాటిస్తున్నాడని కామెంట్ చేస్తున్నారు.






## ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




కదిరి మే 23 బుక్స్, యూనిఫామ్, పేర్లతో వసుళ్ళకు పాల్పడుతున్న నిద్రమత్తులో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారులు.ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్రఈ సందర్భంగా కదిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే బుక్స్, యూనిఫామ్,బెల్ట్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలతో వ్యాపారాలు జరుగుతున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. 2009 లో వచ్చిన విద్య హక్కు చట్టం ప్రకారం ఏ కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు యూనిఫామ్ బెల్ట్ అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ,ఎవరు సరిగ్గా పాటించడం లేదన్నారు.ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయాన్ని ముట్టడించడానికి హెచ్చరించారు, ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్ నాయక్, సాయికుమార్, సాయి ప్రదీప్, వంశి, రాజశేఖర్, తదితరు నాయకులు పాల్గొన్నారు..

## ధర్మవరం లో హాకీ టర్ఫ్ ఏర్పాటు

**మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అభివృద్ధికి మరో మెట్టు.సత్యకుమార్ యాదవ్ సంకల్పంతో ధర్మవరంలో హాకీకి పునర్జన్మ.**



ధర్మవరం మే 22 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక సహకారంతో ధర్మవరంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హాకీ టర్ఫ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ధర్మవరం నియోజకవర్గ బీజేపీ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్ , ఇతర అధికారులతో కలిసి హరీష్ బాబు ధర్మవరం పట్టణ పరిధిలోని ఎర్రగుంట్ల, పోతుకుంట కాలనీ, తారకరామాపురం, వంటి మూడు ప్రాధాన్యత గల ప్రాంతాల్లో స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ? ఇది కేవలం ఒక క్రీడా మైదానం మాత్రమే కాదు. ఇది ధర్మవరం యువతకు అవకాశాల తలుపులు త్రాసే అరుదైన అవకాశంగా నిలవనుంది అని తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ దూరదృష్టితో , క్రీడల అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో, మన ప్రాంతంలో హాకీ వంటి ప్రాచీన ,ప్రతిష్ఠాత్మక క్రీడకు కొత్త ఊపునిచ్చే విధంగా ఈ టర్ఫ్ నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే స్థలం ఖరారు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యచరణ ద్వారా ధర్మవరం యువతకు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకునే సదవకాశం లభించడం అదృష్టం అన్నారు. అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం క్రీడలు, యువత అభివృద్ధికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో ఈ ప్రక్రియ దానికి మరో సాక్ష్యంగా నిలవనుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, సర్వేర్, అధికారులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్, బి. గౌరీ ప్రసాద్, సీనియర్ కోచ్ హస్సేన్, బిల్లే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.4.30 కోట్ల నిధుల మంజూరు

### సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో - ధర్మవరం మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.4.30 కోట్ల నిధుల మంజూరు.






ధర్మవరం మే 22: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి ,ధర్మ వరం శాసనసభ్యులు సత్యకు మార్ యాదవ్ ప్రత్యేక చొరవ తో ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేకఅభివృద్ధినిధులు మంజూ రయ్యాయిఅనిఎన్డిఏ కార్యాల య మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం మార్గంలో రూ. 4. 30 కోట్ల నిధులు కేటాయించబ డ్డాయి అని, ఈ నిధుల రూ. 1 . 29కోట్లు? ఘనవ్యర్థాల నిర్వహణకు, రూ. 1. 29 కోట్లు ?తాగునీటిసరఫరా మెరుగుదల కు,రూ. 172కోట్లు?మునిసిపాలిటీసాధారణఅభివృద్ధి పనులకు కేటాయిం చబడ్డాయి అని తెలిపారు.ప్రజలకు మౌలిక వసతుల కల్పన, శుభ్రత, ఆరోగ్య భద్రత పరంగా నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా మంత్రివర్యులు శ్రద్ధ వహిస్తున్న విషయం ప్రత్యేకంగా పేర్కొనదగ్గది అని తెలిపారు. ఈ నిధుల ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఈ సందర్భంలో ధర్మవరం ప్రజలు రాష్ట్ర మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి దిశగా ఆయన చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపారు.

## మూడవ రోజుకు చేరుకున్న సిపిఐ రిలే దీక్షలు




ధర్మవరం మే 22, )ధర్మవరం పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ, కార్మిక సంఘం, మరియు ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ మాట్లాడుతూ పట్టణంలోని 650-2 సర్వే నెంబర్ లో అనర్హులను తొలగించి, అర్హులైన ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు. 650-2 సర్వే నెంబర్ లో ఆర్డీవో కార్మికుల సమస్యల పైన విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప, ఎటువంటి విచారణ చేపట్టకుండా కార్మికులను మభ్యపెట్టి ,వారి పొట్ట కొట్టే విధంగా అవలంబిస్తున్నారు అని మండిపడ్డారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అనర్హులైన వారి దొంగ పట్టాలను రద్దుచేసి, అర్హులైన కార్మికుల ఎవరైతే ఉన్నారో వారికి వెంటనే ఇళ్ల పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో కార్మికులకు న్యాయం జరగకపోతే రెవెన్యూ అధికారులు ను రోడ్డు మీదకు తీసుకొచ్చే విధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగుర్రం వెంకటస్వామి,తాజుద్దీన్,రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర,చిన్న,జనార్దన్, ఆదినారాయణ, శ్రీనివాసులు,మహిళా సమైక్య నాయకురాలు, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి శోభ యంత్ర




హిందూపురం మే22 )హిందూపురం పట్టణంలో హిందూ సురక్ష సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వహించారు, ఈ సందర్భంగా హిందూపురం లో హిందువుల జన సందోహం నడుమ సూగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం పల్లకి లో సీత రామ లక్ష్మణుల ఆంజనేయ స్వామి ప్రతిమల ఊరేగింపుతో హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. కాసాయి జెండాల చేత భూని రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అనే నినాదాలతో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర సాగింది జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నామ స్మరణంతో ప్రధాన వీధి గుండా హనుమాన్ శోభాయాత్ర సాగించారు,సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం నుండి వాల్మీకి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా శ్రీ కంఠపురం, మోడల్ కాలనీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభయాత్ర సాగింది, హిందువులు ఎంతో ఉత్సాహంగా హనుమాన్ శోభ యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు,

## యోగవలన మానసిక ఆరోగ్యం స్పష్టత మెరుగు పడతాయ్ - కమిషనర్ ఎం అంజయ్య

నర్సాపురం మే 22 :ప్రభుత్వ ఆదేశాల మేరకు నరసాపురం పుర పాలక సంఘంలో అంతర్జా తీయ యోగా మాహోత్సవ కార్యక్రమం మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించుచున్నట్లు కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. ఈ క్రమంలో నరసాపురం పురపాలక సంఘ కార్యాలయం నందు మొదటిరోజు జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎమ్. అంజయ్య మాట్లాడుతూ. యోగా ప్రయోజనాలు అపారమైనవి, విస్తృతమైనవని, క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల శారీరక బలం మరియు సమతుల్యత మెరుగుపడతాయని , ఆరోగ్యం, శ్రేయస్సు, మానసిక స్పష్టత మెరుగు పడతాయని ఒత్తిడిని తగ్గించి జీవిత సవాళ్లు సులభంగా ఎదుర్కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ లు వివిడివి ప్రసాద్,పాత్రుడు, యోగాగురువులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ముమ్మిడివరం లో జాబ్ మేళా




ANDHRA PRADESH STATE SKILL DEVELOPMENT CORPORATION
DEPARTMENT OF SKILLS DEVELOPMENT & TRAINING
GOVERNMENT OF ANDHRA PRADESH
24 MAY 2025 - 10:00 AM
VENUE: AIMS ENGINEERING COLLEGE, MUMMIDIVARAM

| Sl No | Company Name | Job Role | Qualifications | Work Location | Salary | Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | DAIKIN | PRODUCTION TRAINEE(NAPS) | SSC/Diploma /Degree | SRICITY Nelluru District | Rs.14,600/- TO Rs.16,980/- | 50 | Male/ Female | 18 - 25 |
| 2 | Deccan Fine Chemicals India Pvt. Ltd. | Chemist | B.Sc. / M.Sc. Chemistry | Kesavaram (V), Payakarao Peta, Anakapalli | 2.33LPA | 50 | Male | 18 - 25 |
| 3 | PANASONIC | Technician | SSC & Above | Sricity,Nellore | Rs.13,000/- per Month | 30 | Male& Female | 18 - 30 |
| 4 | COLGATE | PRODUCTION TRAINEE | ITI | SRICITY Tirupati District | Rs.14,600/- TO Rs.16,980/- | 50 | Male | 18 - 26 |
| 5 | NS Instruments India Pvt.Ltd | PRODUCTION TRAINEE(NAPS) | Diploma/Degree | SRICITY Nelluru District | Rs.14,600/- Per Month | 50 | Male/ Female | 18 - 25 |
| 6 | Future Property Group | Sales Executives | SSC/Inter | Miyapur, Hyderabad | Rs.15,000 to Rs.35,000 | 50 | Male | 18 - 25 |
| | | Team Leaders | Any Degree | | Rs.20,000 to Rs.40,000 | 6 | Male | 18 - 30 |
| 7 | Airtel Payments Bank | Promoter | Inter And Above | Dr.B.R.Ambedkar Konaseema/ East/West Godavari Districts. | Rs.17,500 CTC | 40 | Male/ Female | 19 - 35 |
| 8 | MEDPLUS PHARMACIES | Pharmacist | D/B/M Pharmacy with PCI licence | All over AP | Rs.16500 to Rs.20000 Gross /Month + Incentives | 50 | Male/ Female | 18 - 40 |
| | | Pharmacy Aide | SSC to any Degree | All over AP | Rs.13500 to Rs.15000 Gross /Month + Incentives | 50 | Male | 18- 35 |
| | | CSA - Customer Service Associate | SSC to any Degree | All over AP | Rs.12129 to Rs.15000 Gross /Month + Incentives | 50 | Male | 18- 30 |
| | | Audit Assistant | SSC to any Degree | Vijayawada | Rs.20,000 + Free Accommodation | 10 | Male | 18 -30 |
| | | Warehouse Assistant | SSC/ any Degree | Vijayawada | Rs: 12129 to Rs.15000 + Incentives + Free Food while on Duty | 50 | Male /Female | 18- 35 |
| 9 | KL Group (Amazon) | Picking,Packing,Scaning | SSC/ITI/Inter/ Any Degree | Chennai | Rs.1,9000/- TO Rs.20,000/- | 75 | Male/ Female | 18 - 35 |
| 10 | INDO MIM | Technician | SSC/Inter/ ITI/Diploma | Tirupathi | Rs.13,337/- per Month | 40 | Male& Female | 18 - 25 |
| 11 | PAYTM | Sales Executives | SSC to Degree | Dr.B.R.Ambedkar Konaseema District | Rs.15,000 Per Month | 50 | Male | 18- 35 |

CONTACT:
9491681050 - 8247645389 - 9988853335 - 8712655686 - 8790118349

ముమ్మిడివరం మే 22 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం జిల్లా ఉపాధి కార్యాల యం స్కిల్ డెవలప్మెంట్ మరియు సీడాప్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ ప్రవేట్ కంపెనీలలో పనిచేయుటకుగానుది. 24.052005వతేదీన ఉదయం 10:30 గం నుండి ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాలలో నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి యీ వసంతలక్ష్మి గురువారం ప్రకటనలో తెలిపారు నాఅ బినీ డిగ్రీ 0 ఆ/ః/ఓ ఫార్మసీ విద్యార్హతలు కలిగి ఆసక్తి గల పురుషులు మరియు మహిళలు తమ సెరిఫికెట్ల బయోడేటా జిరాక్స్ కాపీలతో ఎయిమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ ముమ్మిడివరం నందు హాజరు కావలసినదిగాజిల్లాఉపాధిఅధికారిణిశ్రీమతియీ. వసంతలక్ష్మి తెలియచేసినారు. సహాయం కొరకు 9491681050, 8247645389, 9988553335, 8712655686,8790118349 నెంబర్లలో సంప్రదించాలని ఆమె ప్రకటనలో విజ్ఞప్తి చేశారుజిల్లా ఉపాధి అధికారి

## చెయ్యేరు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా గిడ్డి చంటిబాబు



కాట్రేనికోన, మే 22 డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం మండలం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పర్యవేక్షణలో, కాట్రేనికోన మండల టిడిపి అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం గురువారం ఆయన స్వగృహం వద్ద నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గిడ్డి చంటిబాబు, ప్రధాన కార్యదర్శిగా నంద్యాల దొరబాబును మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గాన్ని పలువురు టిడిపి నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల్లి సురేష్, త్సవటపల్లి నాగు, త్సవటపల్లి శ్రీను, ఎం. శ్రీనివాస రాజు,నంద్యాల వెంకన్న బాబు, మోర్త శ్రీనివాస వర్మ, ఉచ్చుల నారాయణ ( డాన్), బాలు యాదవ్, గిడ్డి ప్రసాద్, గుబ్బల యేసు, కొంకి శ్రీను, రమణ, టిడిపి ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని క్లీన్ గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుందాం: మేయర్ కోవెలమూడి.

గుంటూరు మే 22 , )వార్డ్ ల వారీగా సమగ్ర పారిశుధ్య పనులను మెగా క్లీన్ ద్వారా చేపట్టి నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుందామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం స్థానిక 9,10వ వార్డ్ ల్లోని సుద్దపల్లి డొంక, యాదవుల బజార్, అలీ నగర్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఏ మొహ్మద్ నసీర్ తో కలిసి పర్యటించి మెగా క్లీన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో ప్రతి వార్డ్ స్వచ్ఛ వార్డ్ గా తీర్చి దిద్దుకోవడానికే మెగా క్లీన్ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రధానంగా శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం, డ్రైనేజి, రోడ్లు వంటి మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. వారంలో 2 వార్డ్ లను ఎంపిక చేసుకొని మెగా క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. స్తానిక శాసన సభ్యులు కోరిన విధంగా మణి హోటల్ సెంటర్ నుండి బాలాజీ నగర్ రోడ్ ని మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులకు విస్తరణ చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ, కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్, శాసన సభ్యుల సూచనల మేరకు నగరంలో ఒక్కో వార్డ్ ని ప్రత్యేకంగా మోడల్ వార్డ్ గా చేపట్టడానికి ప్రత్యేక కార్యాచరణ సిద్దం చేశామన్నారు. వార్డ్ లో సాదారణంగా విధులు నిర్వహించే కార్మికులతో పాటు అదనంగా 225 మంది కార్మికులతో ప్రతి వీధిని, డ్రైన్ల ను శుభ్రం చేయడం, అనధికార హోర్డింగ్స్, బోర్డ్ లు ఉంటే తొలగించడం జరుగుతుందన్నారు. పాత గుంటూరు ప్రాంతంలో నూతన డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర ప్రజలు కూడా డ్రైన్లపై ర్యాంప్ లు, స్టెప్స్ నిర్మాణం చేసి మురుగుపారుదలకు అడ్డంకులు కల్గిస్తున్నారని, వాటిని వారే స్వచ్చందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి సిబ్బందే తొలగిస్తారని స్పష్టం చేశారు. ఎంఎల్ఏ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. వార్డ్ ల వారీగా పేరుకోపోయిన చెత్త కుప్పలను తొలగించడం, మౌలిక వసతుల కల్పనను ఈ ప్రత్యేక డ్రైవ్ లో చేపడతామన్నారు. క్షేత్ర స్థాయిలో కొందరు కార్యదర్శులు, సిబ్బంది విధుల్లో నిర్లిప్తంగా ఉంటున్నారని, అటువంటి వారు పని తీరు మార్చుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఈ నాగ మల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డా.అమృతం, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ సుందర్రామిరెడ్డి, కార్పొరేటర్లు యల్లావుల అశోక్, ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, సంకూరి శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి

**ప్రతి రోజు యోగా కు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, మే 22:- మే 22 నుండి జూన్ 21 వ తేదీ వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..గురువారం కలెక్టరేట్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 21 వ తేదీ వరకు యోగాంధ్ర కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రతి రోజు యోగా కి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు... రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.. అందులో భాగంగా జూన్ 17 వ తేదీన కర్నూలు జిల్లాలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..అదే విధంగా జూన్ 8వ తేదీన కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్ లలోని 3 ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. అదే విధంగా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా కొండారెడ్డి బురుజు దగ్గర, ఓర్వకల్లు రాక్ గార్డెన్, నగర వనం, మంత్రాలయం లలో మే 30, జూన్ 5, జూన్ 12, జూన్ 18వ తేదీలలో ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ ను, డిఎఫ్ఓ ను, ఓర్వకల్లు ఎంపిడిఓ లను ఆదేశించారు..దాదాపు 1000 మందితో ఈ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని, అందు కోసం సంబంధిత మండలాల ఎంపిడిఓ లతో కో ఆర్డినేట్ చేసుకొని కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో మే 26 నుండి మే 30 వ తేదీ వరకు ప్రతి గ్రామంలో వివిధ రకాల యో గా పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.. పోటీల్లో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు.. జూన్ 2వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.. జూన్ 9వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు డీఈఓ, డివిస్టివో లు నిర్వహిస్తారన్నారు.. ఇక్కడ ప్రతిభ కనబరిచిన ఉత్తమ జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లాయన్నారు.. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుంద్న్నారు..యోగాకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నారు..స్వయం సహాయక సంఘాలు , విద్యాంర్థులు, ఉద్యోగులు, యువకులు, రైతులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు.. రిజిస్ట్రేషన్ అయిన వారందరూ జూన్ 21 వ తేదీన యోగాలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు..ట్రైనింగ్ లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రైనర్ ఉండాలన్నారు. 500 వరకు గ్రామాలు ఉన్నాయని 500 మంది ట్రైనర్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మే 24, 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకి జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. మే 27 నుండి 31 వరకు మండల స్థాయిలో ట్రైనర్లకు శిక్షణ మే జరుగు తుందన్నారు.. గ్రామ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జూన్ 3 వ తేదినుండి 1 వ తేది 3 ఫేజ్ లలో జరుగుతాయన్నారు..శిక్షణ కార్యక్ర మాలను డిఈవో, డివిస్డివోలు నిర్వహిస్తారన్నారు... మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ, మండల టీం లు నిర్వహి స్తారన్నారు... గ్రామ స్థాయిలో విలేజ్ టీం లు నిర్వహిస్తారన్నారు.. జూన్ 21వ తేది జాతీయ యోగ దినోత్సవం లో ప్రజలు ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉన్నంద్న అందుకు అనువైన వేదికను గుర్తించాలన్నారు.క ర్నూలు నగరం లో ప్రతి రోజూ యోగా నిర్వహిం చేందుకు ఒక రోడ్డు ను గుర్తించా లని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహిం చేలా అధికారులు ప్రత్యేక దృష్టిపె ట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, అన్ని మండలాల ఎంపీడీ వోలు తదితరులు పాల్గొన్నారు..

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

## నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు



కర్నూలు, మే 22 ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన నగరపాలక కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగాన్ని అకస్మిక తనిఖీ చేశారు. సంబంధిత విభాగ అధికారి అందుబాటులో లేకపోవడం, దస్త్రాలు సక్రమంగా లేకపోవడంపై మేనేజర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. నగరంలో నగరపాలకకు సంబంధించి ఎన్నో సమస్యలు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగానికి వస్తాయని, కాబట్టి ఇక్కడ పనిచేసే సిబ్బంది ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదన్నారు. వచ్చిన విన్నపాలను తక్షణమే సంబంధిత అధికారులకు పంపించి, ఎప్పటికప్పుడు సమస్య పరిష్కార స్థితిని కనుగొని ఫిర్యాదుదారుడికి తెలియజేయాలని సూచించారు. పని వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాల్సిందేనని, దస్త్రాలను సక్రమంగా నిర్వహించాలని మేనేజర్ ఆదేశించారు. నగర ప్రజలు తమ కాలనీల్లో చిన్నపాటి సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 7422992299 కి కాల్ లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, అలాగే పురమిత్ర యాప్‌లో సైతం ప్రజలు తమ సమస్యలను తెలుపవచ్చని మేనేజర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సరస్వతి, నాగమణి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి



మంత్రాలయం,మే 22 నియోజకవర్గ కేంద్రమైన మంత్రాల యంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు పాత ఊరులో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలోఆంజనేయస్వామివిగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిమంగళహా రతి ఇచ్చారు. అనంతరం అక్కడ నుంచి కొండా పురం ఆంజనేయ స్వామి ఆలయ వరకు డోళ్ళు సన్నాయి మేళాల మధ్య మహిళల కలశాలతో ఊరేగింపుగా వెళ్లి అర్చకులు శ్రీ ఆంజనేయ స్వామికి విశేష పంచామృతాభి అభిషేకం, ఆకుపూజ తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి ప్రతిమను పల్లకిలో అధిష్ఠించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వచ్చిన భక్తులకు, గ్రామ ప్రజలు ఆంజనేయ స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపు లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ అధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎస్ఐ కు శాలువాకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హండే హనుమంతు, హండే గోపాల్, హండే శాంతయ్య , భీమేష్ , సర్పంచ్ భీమయ్య ,బొంబాయి శివ, బి రాఘవులు , గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై ఆలూరు లో జానపద కళాజాత.

ఆలూరు..ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వీరి ఆధ్వర్యంలో ఆర్డిప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారుబుధవారం జానపద కళాజాత కార్యక్రమం ఆలూరు బస్టాండ్ మరియు కురగయాల మార్కెట్ లో నిర్వహించడం జరిగింధి హెచ్ఐవి ఎయిడ్స్ ఏల వస్తుంధి ఏల రాదు , హెచ్ఐవి / ఎయిడ్స్ యాక్ట్ 2017 గూర్చి అవగాహన జరిగింది.ముందుగా హెచ్ఐవి నాలుగు పద్ధతుల ద్వారా వస్తుంది.అసురక్షితమైన లైంగిక సంబంధాల ద్వారా కలుషితమైన రక్తం సూదుల ద్వారా మరియు హెచ్ఐవి సోకిన గర్భవతి అయిన తల్లి నుంచి బిడ్డకు సోకుతుంది అలాగే హెచ్ఐవి ఎలా రాదు అంటే దోమ కాటు వలన ఉమ్మడి మరుగుదొడ్లు వాడటం వలన ఒకరి బట్టలు ఒకరు వేసుకోవడం వలన ముద్దు పెట్టడం వలన ఇలా హెచ్ఐవి రాదు అని మంజుల గారు తెలిపారు. ఆర్డిప్ ప్రాజెక్ట్ మేనేజర్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తుని వివక్ష చూపరాదని అలాగే హెచ్ఐవి ఉంది అని ఎవరిని హేళన చేయరాదు అని తెలిపారు. ఇలా చేసిన వారు శిక్ష అర్హులు అవుతారు.పదివేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధిస్తారు శిక్ష కూడా పడే అవకాశాలు ఉంటాయి.అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ గూర్చి పూర్తి సమాచారం తెలుసుకోవాలి అనుకున్న వారు 1097 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంజుల కళాజాత బృందాము మరియు ఆర్డిప్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## పారిశుద్ధ్య కార్యక్రమంస్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమం



శ్రీశైలంభాగంగా క్షేత్ర పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది.ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది.ఈ రోజు జరిగిన స్వచ్ఛాంధ్ర సేవాకార్యక్రమములో క్షేత్రంలోని పలు ప్రదేశాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది.క్షేత్రంలోని పలు ప్రధాన రహదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల ఈ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది.కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియవిుంచడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.ఈ రోజు జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో వలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో కర్నాటక శాసనసభ సభ్యులు హెచ్ డి రేవణ్ణ



మంత్రాలయం, మే22, : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం కర్నాటక శాసనసభ సభ్యులు హెచ్ డి రేవణ్ణ వచ్చారు. వారికి మఠం అధికారులు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు శేషవస్త్రం ఫల మంత్రాక్షితలు, జ్ఞాపికను ఇచ్చి ఆశీర్వదించారు.

## ...బీసీ రక్షణ చట్టాన్ని త్వరలో నే అమలు చేస్తాం ...

**కూటమి ప్రభుత్వం బీసీ ల అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించింది...**

**పార్టీ కోసం నాయకులు , కార్యకర్తలు కలసి కట్టుగా పని చేయాలి ...**

**జిల్లా మిని మహానాడు లో ఎం.పి బస్తిపాటి నాగరాజు**



కర్నూలు ,:- ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన బీసీ రక్షణ చట్టాన్ని త్వరలోనే అమలు చేస్తామని కర్నూలు ఎం.పీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగర శివారులోని కమ్మ సంఘం కల్యాణ మండపంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆధ్వర్యలో నిర్వహించిన జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఎం. పి నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం బీసి లను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించరు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులాల అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులను కేటాయించిందన్నారు.. ఎన్నికల్లో సైతం బీసీ లకు అధిక సీట్లు ఇచ్చింది టిడిపినేనన్నారు... త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని, ఈ చట్టం ద్వారా బీసీ లకు అన్ని విదాలుగా రక్షణ కలుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆ నాడు ఎన్.టి.ఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని.. బీ సీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమవుతుందన్నారు..ఇక జిల్లాను ఇరిగేషన్ పరంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్న ఎం.పి , నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం కలసి కట్టుగా పని చేయాలని సూచించారు .. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్, కేడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి , మాజీ మంత్రి కే ఈ ప్రభాకర్ , ఆలూరు ,మంత్రాలయం టిడిపి నియోజకవర్గాల ఇంచార్జీ లు వీరభద్ర గౌడ్, రాఘవేంద్ర రెడ్డి , వివిధ కార్పొరేషన్ చైర్మన్లు , డైరెక్టర్లు , పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు...

## మూడవ రోజుకు చేరుకున్న సిపిఐ రిలే దీక్షలు

ధర్మవరం మే 22 ధర్మవరం పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ, కార్మిక సంఘం, మరియు ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ మాట్లాడుతూ పట్టణంలోని 650-2 సర్వే నెంబర్ లో అనర్హులను తొలగించి, అర్హులైన ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు. 650-2 సర్వే నెంబర్ లో ఆర్డీవో కార్మికుల సమస్యల పైన విచారణ పేరుతో కాలయాపున చేస్తున్నారే తప్ప, ఎటువంటి విచారణ చేపట్టకుండా కార్మికులను మభ్యపెట్టి ,వారి పొట్ట కొట్టే విధంగా అవలంబిస్తున్నారు అని మండిపడ్డారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అనర్హులైన వారి దొంగ పట్టాలను రద్దుచేసి, అర్హులైన కార్మికుల ఎవరైతే ఉన్నారో వారికి వెంటనే ఇళ్ల పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో కార్మికులకు న్యాయం జరగకపోతే రెవెన్యూ అధికారులు ను రోడ్డు మీదకు తీసుకొచ్చే విధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు జిల్లా గౌరవ అధ్యక్షులుగుర్రం వెంకటస్వామి,తాజుద్దీన్,రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర,చిన్న,జనార్దన్, ఆదినారాయణ, శ్రీనివాసులు,మహిళా సమైక్య నాయకురాలు, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోనా వైరస్ వల్ల ప్రజలు భయపడవద్దు:ప్రజా పరిరక్షణ సమితి

కర్నూలు,:- కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్నదాని కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తం అయినది అని సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నట్లు చూస్తున్నాం. ప్రజలు భయపడ వద్దు, రోగ నిరోధక శక్తీ పెంచుకొని, వేడినీరు,అల్లంటీ, తాగితే ఎలాంటి జబ్బు లు రావు. ఆయుర్వేదం చెబుతోంది. ఆయుర్వేదం మందులు వాడ టం వల్ల ఎలాంటి జబ్బులు రావు అని గతంలో మంచి సమాచారం చెప్పారు. ప్రజలకు మనోధైర్యం కలిగి ఉండాలని, భయం పారద్రోలి, ప్రజలను జాగ్రత్త సూచనలు అందించాలని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె బలరాం గారు కోరారు. మనిషికి భయం పారద్రోలి ప్రజలను జాగ్రత్త సూచనలు అందించాలని ప్రజా పరిరక్షణ సమితి నేతలు తెలిపారు. శరీరానికి అనుకూలంగా ధ్యానం, చేస్తూ, రోగ నిరోధక శక్తీ పెంచుకొని వేడినీరు అల్లంటీ తాగడం తీసుకుని ప్రజలు భయపడవద్దు అని అన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com